


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX


**అధికార పీఠంపై 25 ఏళ్లు...**




ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 82 | సోమవారం 23 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## పేదలను కార్మికులను గాలికొదిలేసిన రాష్ట్ర బడ్జెట్

### సిఐటియు

రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు నిధుల కోతకు నిరసనగా షాపూర్ నగర్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన



2లో

## ఇక్రిశాట్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు...

### తెలంగాణ పరువు తీయొద్దన్న హరీశ్ రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. దశాబ్దాలుగా అంతర్జాతీయ ఖ్యాతి పొందిన



2లో

## చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశంలో పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాల్లో సరఫరాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడటంపై ఈ సమావేశంలో ప్రధానంగా దృష్టి సారించారు. ఈ కీలక రంగాల్లో సరఫరా వ్యవస్థను నిరంతరాయంగా కొనసాగించడం



2లో



# 70లక్షల మందికి రైతు భరోసా

2లో

- నర్మెట వేదికగా రూ.9 వేల కోట్లు విడుదల
- అన్నదాతలకు అన్నగా బాధ్యత తీసుకున్నం
- రైతును ధైర్యంగా సాగుమడిలో నిలబెటేందుకు భరోసా ఇస్తున్న - సీఎం రేవంత్ రెడ్డి

నర్మెట వేదికగా రూ.9 వేల కోట్లు విడుదల



# ఇజ్రాయెల్ అణుకేంద్రంపై ఇరాన్ భీకర దాడి

### నతాంజ్ న్యూక్లియర్ సెంటర్‌పై దాడికి ఇరాన్ ప్రతీకార దాడులు

- ఇజ్రాయెల్ అణుపరిశోధన కేంద్రాలో టార్గెట్
- గజగజ వణికిన లిటిల్ ఇండియా దిమోనా
- టిట్ ఫర్ టాట్ చేసినట్లు ధ్రువీకరించిన టెహ్రాన్
- 100 మందికిపైగా ఇజ్రాయెల్ పౌరులకు గాయాలు

2లో

పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు తీవ్రస్థాయికి చేరాయి. ఇజ్రాయెల్‌లోని కీలకమైన డిమోనా అణు పరిశోధన కేంద్రమే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో భీకర దాడికి పాల్పడింది. తమపై గతంలో జరిగిన దాడులకు ప్రతీకారంగానే ఈ చర్య చేపట్టినట్లు ఇరాన్ స్పష్టం చేసింది. ఈ దాడుల ధాటికి డిమోనా, ఆరాద్ పట్టణాల్లో 100 మందికి పైగా గాయపడినట్లు తెలుస్తోంది.

## డెడ్‌లైన్ 48 గంటలు

### విద్యుత్ ప్లాంట్లు పేల్చేస్తాం: ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది: మంత్రి తుమ్మల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లాలో పర్యటించారు. నంగునూరు మండలం నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు. అలానే అక్కడే 40 కోట్లతో చేపట్టనున్న ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు.

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..**



## 'అమృత్ భారత్' రైళ్లకు బ్రహ్మరథం..!

ప్రతి రైల్లోనూ 100 నుంచి 150శాతం ఆక్యుపెన్సీ
తక్కువ ఖర్చుతో సౌకర్యవంతమైన ప్రయాణం
దక్షిణమధ్య రైల్వే పరిధిలో 5 రైళ్ల కేటాయింపు

2లో



## చికెన్ రికార్డ్!

కిలో ధర రూ 350, 370
ఒక్క వారంలోనే రూ. 45 దాకా పెరిగిన ధర
నిజామాబాద్‌లో రూ.400కు చేరిన వైనం
పెళ్లిళ్లు, పండుగలతో చికెన్‌కు భారీ డిమాండ్
కోళ్లు బరువు పెరగకపోవడంతో తగ్గిన సరఫరా
ఎగుమతుల్లేక తగ్గిన గుడ్డు ధర.. డజను రూ.60

2లో



## ఇక్రిశాట్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు...

ఇక్రిశాట్ ను అమెరికాకు చెందిన సంస్థగా సీఎం అభివర్ణించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కనీస వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడి తెలంగాణ పరువు తీయవద్దని హితవు పలికారు. ఈ మేరకు హరీశ్ రావు ఒక ప్రకటన విడుదల చేశారు. 1972 నుంచి పటాన్‌చెరు కేంద్రంగా పనిచేస్తున్న ప్రపంచ ప్రఖ్యాత సంస్థ గురించి కూడా సీఎంకు స్పష్టత లేకపోవడం బాధాకరమన్నారు. ఇక్రిశాట్ అనేది ఏ ఒక్క దేశానికీ చెందినది కాదని, అది ఒక స్వతంత్ర, లాభాపేక్ష లేని అంతర్జాతీయ పరిశోధనా సంస్థ అని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ సంస్థ ఏర్పాటులో ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార, వ్యవసాయ సంస్థ (ఫీూూ), ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (ఖచీణూ)తో పాటు ప్రపంచ బ్యాంకు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ప్రారంభ దశలో ఫోర్డ్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ల సహకారంతో పాటు, భారత ప్రభుత్వం సహా అనేక దేశాల మద్దతుతో నడుస్తున్న ఒక గ్లోబల్ వేదికను 'అమెరికా రీసెర్చ్ సెంటర్' అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. కేవలం ఇక్రిశాట్ విషయంలోనే కాకుండా, నల్లమల సరిహద్దులు, కృష్ణా–గోదావరి జలాలు, సుంకేసుల ప్రాజెక్టుల వంటి కీలక అంశాలపై కూడా సీఎంకు సరైన అవగాహన లేదని హరీశ్ రావు ఆరోపించారు. ఇంతటి ప్రాథమిక విషయాలు కూడా తెలియని స్థితిలో రాష్ట్రాన్ని నడపడం వల్ల తెలంగాణ ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి చేసే ప్రతి వ్యాఖ్య బాధ్యతాయుతంగా, వాస్తవాల ఆధారంగా ఉండాలని సూచించారు. ఇప్పటికైనా నోటికి ఏది వస్తే అది మాట్లాడటం మానుకుని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడటం అలవాటు చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు ఘాటుగా హితవు పలికారు.

## చమురు, గ్యాస్ సరఫరాపై ఢిల్లీలో ప్రధాని మోదీ ఉన్నతస్థాయి సమీక్ష

, లాజిస్టిక్స్‌ను పటిష్టం చేయడం, పంపిణీ వ్యవస్థలను క్రమబద్ధీకరించడం వంటి అంశాలపై చర్చించారు. దేశ ఇంధన భద్రతను కాపాడేందుకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ప్రధానికి వివరించారు. అంతర్జాతీయ మార్కెట్లలోని ఒడుదొడుకుల ప్రభావం వినియోగదారులు, పరిశ్రమలపై పడకుండా ప్రభుత్వం నిశితంగా గమనిస్తోందని ఉన్నతాధికారులు తెలిపారు. తగినన్ని నిల్వలను కొనసాగించేందుకు, సరఫరా గొలుసును బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రపంచ ఇంధన వాణిజ్యంలో కీలకమైన హోర్ముజ్ జలసంధి వంటి సముద్ర మార్గాలకు అంతరాయం కలగవచ్చనే ఆందోళనల నేపథ్యంలో ఈ సమీక్ష ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పరిణామాలపై ప్రధాని మోదీ ఒకరోజు ముందే ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. శాంతి, స్థిరత్వం అవసరాన్ని నొక్కిచెప్పడంతో పాటు, అంతర్జాతీయ నౌకాయాన మార్గాలను సురక్షితంగా ఉంచాల్సిన ప్రాముఖ్యతను ఆయన వివరించారు. మధ్యప్రాచ్యంపై ఆధారపడటాన్ని తగ్గించుకోవడంలో భాగంగా, భారతదేశం ఇప్పటికే తన చమురు దిగుమతులను అమెరికా, రష్యా, నైజీరియా వంటి దేశాల నుంచి పెంచుకుంది. ప్రస్తుతం మన చమురు దిగుమతుల్లో దాదాపు 70 శాతం గల్ఫ్ యేతర దేశాల నుంచే వస్తున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఎల్‌పీజీ సరఫరాలో ఇబ్బందులు రాకుండా అమెరికా నుంచి కూడా దిగుమతులు చేసుకుంటున్నామని, వినియోగదారుల స్థాయిలో సరఫరాకు ఎలాంటి అంతరాయం లేదని వారు స్పష్టం చేశారు.

## మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు

### పునరుజ్జీవ ప్రణాళికలో శాస్త్రీయత లేదు

### తప్పులతడకగా డీపీఆర్

### కేంద్ర జల వనరుల శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరామ్

మూసీ నది ప్రక్షాళనకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ దాని పేరుతో పేదల ఇళ్లు కూలిస్తే మాత్రం ఊరుకోబోమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 10 వేల ఇళ్లు కూల్చుతామంటే, మరోవైపు ఓ మంత్రి 1,400 ఇళ్లు మాత్రమేనని అసెంబ్లీలో అంటున్నారని, అసలు నిజం ఏదీ? ప్రజలు ఎవర్ని నమ్మాలని ప్రశ్నించారు. నార్సింగి ప్రాంతంలో పెద్ద నిర్మాణాలకు బఫర్ జోన్ వర్తించకపోతే, మధు పార్కు రిడ్జ్ వంటి భవనాలకు ఎలా వర్తిస్తోందన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో 'మూసీ నది పునరుజ్జీవం–వాస్తవాలు' అనే అంశంపై ఆదివారం బేగంపేటలోని ఓ హోటల్‌లో మహారాష్ట్ర సీఎం సలహాదారు, కేంద్ర జల వనరుల శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరామ్ శ్రీరామ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ ఎక్కడైనా ప్రాజెక్టులు చేపడితే ముందుగా నష్టపోయేవారికి పరిహారం అందిస్తారని, కానీ ఇక్కడ 'ముందు కూల్చి, తర్వాత ఇస్తా'మనే అన్యాయమైన విధానం కనిపిస్తోందన్నారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు మొదట రూ.5 వేల కోట్లు అవుతుందని చెప్పి, కొన్ని రోజుల్లోనే రూ.7 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. మూసీ పునరుజ్జీవం కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాదన్నారు. మూసీ వికారాబాద్ జిల్లాలో ప్రారంభమై నల్గొండ, సూర్యాపేట జిల్లాల గుండా ప్రవహించి కృష్ణా నదిలో కలుస్తుందని, నది పుట్టుక నుంచి చివరి వరకు ప్రక్షాళన చేయాలని సూచించారు. ఇది ఒక ప్రాజెక్ట్ మాత్ర మే కాదని, మన భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. మన ఆరోగ్యానికి, రైతుల జీవనానికి, తెలంగాణ అభివృద్ధికి అత్యవసరమని చెప్పారు. అమెరికాలోని షికాగో నగరంలో సరస్సులు, న్యూయార్క్–న్యూజెర్సీ మధ్య ప్రవహించే నదులు, ఇంగ్లండ్‌లో మాంచెస్టర్ ప్రాంతంలోని నదులు, లండన్‌లోని థేమ్స్, పారిసలోని సీన్ వంటి నదుల పక్కనే అభివృద్ధి జరిగిందని, వాటి పక్క నే భవనాలు ఉన్నాయని, పర్యాటక కార్యకలాపాలు జరుగుతున్నాయన్నారు. అక్కడ బఫర్ జోన్ పేరుతో ప్రజలను బహిష్కరించలేదని చెప్పారు. రాష్ట్రంలో పెన్షన్లు, రైతు భరోసాకు డబ్బులు లేవంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతోందని, అంత భారీ మొత్తాన్ని ఎక్కడ్నుంచి తెస్తుందని ప్రశ్నించారు.

## అధికార పీఠంపై 25 ఏళ్లు...

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు. దీనిపై ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు. ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోదీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.

**"గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి,** భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు. ఏకంగా 8,931 రోజులు అధికారంలో కొనసాగడం అనేది ఒక అద్భుతమైన, అసాధారణమైన మైలురాయి. దశాబ్దాలుగా ప్రజాసేవ, దేశ నిర్మాణం పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధతకు, అంకితభావానికి ఈ ఘనత అద్దం పడుతోంది. మీ అవిశ్రాంత నాయకత్వం, స్పష్టమైన దార్శనికత, భారతదేశ ప్రగతిపై మీకున్న ఏకాగ్రత దేశవ్యాప్తంగా లక్షలాది మందిలో స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయి. అయ్యా, ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు మీకు మరోసారి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.



## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది: మంత్రి తుమ్మల

' గత ప్రభుత్వ నిర్వాకల వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా రైతులకు భరోసా ఇస్తూ రూ. 2 లక్షల ఏకబిగిన రుణమాఫీ చేశాం. రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది. మొదటి రెండేళ్లలో లక్షా 4 వేల కోట్లు రైతులకు ఇచ్చాం. రైతు కళ్లలో ఆనందం చూసే దాకా ఎవరేమన్నా వెనకడుగు వేయం. రాబోయే రోజుల్లో దిగుమతి చేసుకుంటున్న పంటలకు కూడా బోనస్ ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ రోజు ఆయిల్ పామ్ పంట 30 జిల్లాల్లో వస్తున్నది. అందుకే ఆగమేఘాల మీద ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పూర్తి చేసి ప్రారంభించుకుంటున్నాం' అని తెలిపారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఈ రెండేళ్లలో అమలు చేస్తూ వస్తున్నాం. ఎవరెన్ని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డికి ఒక విజన్, దూరదృష్టి ఉంది. కాంగ్రెస్, సోనియా ఒక మాట ఇస్తే అది నెరవేరుతుంది. కాంగ్రెస్ మైనార్టీల, పేదల, బీసీ, ఎస్సీల పక్షపాత ప్రభుత్వం' అని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..' తెలంగాణ వస్తె ప్రజల ఆశలు నెరవేరుతాయన్న ఆశలు ప్రజల్లో ఉన్నట్టుగానే పక్కనే ఉన్న తపసుపల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లు అందేలా చూడాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నాను. మల్లన్నసాగర్ కు భూములిచ్చిన రైతులకు ఇంకా చాలా మందికి పరిహారం అందలేదు. ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన దుబ్బాక కు సాగు నీరు అందించాలని సీఎం కు విజ్ఞప్తి. గతంలో నేను ఎమ్మెల్యేగా పని చేసిన దుబ్బాక అభివృద్ధికి కృషి చేయాలి' అని ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. ' రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర. వ్యవసాయానికి వాతావరణం అనుకూలంగా ఉండాలి. ఎలాంటి వాతావరణం లో అయినా సాగు చేసే పంట ఆయిల్ పామ్. ఈ చుట్టుపక్కల రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి. ఈ ఫ్యాక్టరీ నీ ఉపయోగించుకోవాలి. మాది రైతు రాజ్యం' అని ఆయన అన్నారు. 'ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. రైతును రాజు చేయడంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నది. కొంతమంది గుంటనక్కలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల పక్షాన పనిచేస్తాం. సాధబైనామ సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.సిద్దిపేటలో పింక్ కలర్ చొక్కాలు వేసుకున్న పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. మా టైం లో కట్టిణం అంటున్నారు.. మీరు తెల్ల కాగితాన్ని నల్లకాగితంగా చేస్తే, మా ప్రభుత్వం వచ్చాక నిర్మించాం. ఒంటి నిండా విషం నింపుకున్న వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## 'అమృత్ భారత్' రైళ్లకు బ్రహ్మరథం..!

అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికులు బ్రహ్మరథం పడుతున్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తక్కువ చార్జీతో వందేభారత్ తరహా సౌకర్యాలను చేరువ చేసే లక్ష్యంతో రైల్వేశాఖ కొత్తగా పలు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెసలను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దక్షిణమధ్య రైల్వే పరిధిలో ప్రస్తుతం నాలుగు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెసలు పట్టాలపై పరుగులు పెడుతున్నాయి. ఏప్రిల్ నెలలో మరో అమృత్‌భారత్ రైలును ప్రారంభించేందుకు రైల్వేబోర్డు ఆమోదం తెలిపింది. గతఏడాది సెప్టెంబరులో చర్లపల్లి–ముజఫరాపూర్ (ఉత్తరప్రదేశ్), జనవరి 27 నుంచి చర్లపల్లి– తిరువనంతపురం (కేరళం) మార్గంలో, ఈ నెల 12న చర్లపల్లి నుంచి నాగర్‌కోయిల్(తమిళనాడు)కు, ఈ నెల 18న చర్లపల్లి నుంచి అసోంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాఖ్యకు అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రారంభమయ్యాయి. ఆయా రైళ్లకు ఇప్పటికే 100నుంచు 150 ఆక్యుపెన్సీ ఉండడంతో మరిన్ని అమృత్‌భారత్‌లు నడిపేందుకు రైల్వే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం చర్లపల్లి– షాలీమార్ (పశ్చిమ బెంగాల్) మధ్య నడుస్తున్న ప్రత్యేకరైలు స్థానంలో ఏప్రిల్ నుంచి కొత్త అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ నడపాలని రైల్వేశాఖ తాజాగా నిర్ణయించింది. చర్లపల్లి టెర్మినల్ నుంచి నుంచి వివిధ రాష్ట్రాల్లోని ముఖ్యమైన ప్రాంతాలకు నడుపుతున్న అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెసలకు ప్రయాణికుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. డిమాండ్ ఉన్న ఇతర ప్రాంతాలకూ మరిన్ని అమృత్‌భారత్ రైళ్లు నడపాలని ప్రయాణికుల సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

**నాన్–ఏసీ రైలు.. వేగవంతమైన ప్రయాణం** నాన్ ఏసీ అమృత్‌భారత్ రైలులో తక్కువ టికెట్ చార్జీలతో పాటు భద్రత, సౌకర్యం, వేగవంతమైన ప్రయాణ అనుభవం మధ్యతరగతి ప్రయాణికులకు లభిస్తున్నదని రైల్వే అధికారులు చెబుతున్నారు. ఒక్కొక్క అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైల్లో 8 స్లీపర్ క్లాస్ కోచ్‌లు, 11 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు, దివ్యాంగుల కోసం రెండు సెకండ్‌క్లాస్ కోచ్‌లతో పాటు, ఒక ప్యాంట్రీకార్ ఉంటాయి. ప్రస్తుతం నడుస్తున్న మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు స్లీపర్‌క్లసలో 100–120శాతం ఆక్యుపెన్సీ ఉంటుండగా, చర్లపల్లి నుంచి కామాఖ్యకు ఇటీవలే ప్రారంభమైన అమృత్‌భారత్‌కు 150 అక్యుపెన్సీ నమోదైందని సమాచారం. ఈ రైలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను ఈశాన్య రాష్ట్రాలకు ముఖ ద్వారంగా ఉన్న అసోం రాష్ట్రంతో అనుసంధానిస్తుంది.

**అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్‌లో లభించే సౌకర్యాలు** అమృత్‌భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను సామాన్య ప్రయాణికుల కోసం ప్రీమియం సౌకర్యాలతో రూపొందించారు. ఇవి పూర్తిగా నాన్–ఏసీ రైళు అయినప్పటికీ వందే భారత్ స్థాయి సౌకర్యాలను అందిస్తున్నాయి. ప్రధానంగా.. కంఫర్టబుల్ సీటింగ్, బెర్తులు, మెరుగైన ఎర్గానమిక్ డిజైన్, మృదువైన సీటింగ్, వందేభారత్ తరహా ఇంటీరియర్, చార్జింగ్ పాయింట్లు, ప్రతి సీట్‌వద్ద యూఎసబీ– ఏ, సీ టైప్ పోర్టులు, మొబైల్ హోల్డర్లు, బాటిల్ హోల్డర్లు, ఫోల్డబుల్ స్నాక్ టేబుల్స్, మోడరన్ టాయిలెట్లు, ఎలక్ట్రో–న్యూమాటిక్ ఫ్లషింగ్, ఆటోమేటిక్ సాప్ డిస్పెన్సర్లు తదితర ప్రయోజనాలు లభిస్తాయి. భద్రత పరంగా అన్ని కోచ్‌లు, లగేజీ ఏరియాల్లో సీసీటీవీ సర్వైలెన్స్ పర్యవేక్షణ, ఫైర్ సప్రెషన్ సిస్టమ్స్, టాయిలెట్లు, ఎలక్ట్రికల్ కంపార్ట్‌మెంట్లలో ఏరోసాల్ ఆధారిత ఫైర్ కంట్రోల్, ఎమర్జెన్సీ టాక్‌బ్యాక్, ప్రయాణికులు–లోకో పైలట్ మధ్య కమ్యూనికేషన్, క్రాష్–వర్తీ డిజైన్, అధిక భద్రతతో కూడిన కోచ్ నిర్మాణం..వంటి సౌకర్యాలు ఉంటాయి. ఇంకా.. రెండు చివర్లలో లోకో ఇంజన్(పుష–పుల్ ఆపరేషన్ )లు, వేగవంతమైన యాక్సిలరేషన్ కారణంగా కుదుపులేని ప్రయాణం, దివ్యాంగులకు అనుకూలంగా స్పెషల్ కోచ్‌లు, వీల్‌చైర్ రాంప్‌లు, రేడియం ఫ్లోర్ స్ట్రిప్స్ ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

## చికెన్ రికార్డ్!

రాష్ట్రంలో చికెన్ ధరలు మండిపోతున్నాయి. ఆదివారం రికార్డు స్థాయిలో కిలో చికెన్ ధర రూ.350–370కు చేరింది. చికెన్ ధర ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటి సారి అని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి. గత ఆదివారం(15వ తేదీన) కిలో స్కిన్ లెస్ చికెన్ ధర రూ.325 ఉండగా.. ఇప్పుడు రూ.370కి చేరింది. అంటే.. వారంలోనే రూ.45 వరకు పెరిగింది. విత్ స్కిన్ చికెన్ (డ్రెస్డ్ చికెన్) కిలో రూ.320 పలకగా, లైవ్ చికెన్ రూ.210–220 మధ్య విక్రయించారు.నిజామాబాద్‌లో ఏకంగా కిలో ధర రూ. 400 పలికింది. ఇక బోన్‌లెస చికెన్ కిలో రూ.700పైనే చెబుతున్నారు. వాస్తవానికి కొంతకాలంగా పెరుగుతూ వచ్చిన చికెన్ ధరలు... ఇటీవల మరింత వేగంగా పెరిగాయి. పంచాయతీ ఎన్నికలు, సమ్మక్క–సారక్క జాతర, ఆ తర్వాత మునిసిపాలిటీ ఎన్నికల ప్రభావానికితోడు పెళ్లిళ్ల సీజన్, రంజాన్ పండుగ నేపథ్యంలో చికెన్ డిమాండ్ భారీగా పెరిగింది. ఈ క్రమంలోనే సరఫరా తగ్గిపోవడంతో కిలో రూ.250గా ఉన్న ధర.. పెరుగుతూ వచ్చింది. దీనికి తోడు కొన్ని రోజులుగా వాతావరణ అసమతుల్యత వల్ల కూడా పెద్ద ఎత్తున కోళ్లు చనిపోయాయి. ఫామ్‌ల వద్దే కాకుండా, షాపులకు చేరిన తర్వాత కూడా కోళ్లు మరణిస్తుండటం పరిస్థితిని క్లిష్టంగా మార్చింది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా కోడి పిల్లలను తెచ్చి పెంచుదామనుకునే రైతులు కూడా వెనుకడుగు వేస్తున్నారు. కొన్ని వారాల క్రితం వరకు హైదరాబాద్ సమీప ప్రాంతాల నుంచే సరఫరా జరిగేదని, ఇప్పుడు సిద్దిపేట, మహబూబ్‌నగర్ వంటి దూర ప్రాంతాల నుంచి కోళ్లు తెప్పించాల్సిన పరిస్థితి ఏర్పడిందని చికెన్ షాపుల యజమాన్యాలు చెబుతున్నాయి. మరోవైపు, ఈ కొరతను ఆసరాగా చేసుకుని ప్రముఖ సంస్థలు పరస్పరం కుమ్మక్కై షాపుల యజమానులకు ఇచ్చే మార్జిన్‌ను తగ్గించాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చికెన్ ధర పెరగడంతో చాలా మంది కొనుగోలు తగ్గించారు. గతంలో కిలో తీసుకునే వారు ఇప్పుడు 500–750 గ్రాములే తీసుకుంటున్నారు. ధరలు పెరగడంతో అమ్మకాలు 30–40 శాతం తగ్గాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఇక, నాటు కోడి ధరలైతే మరింత భారంగా మారాయి. గతంలో నాటు కోడి లైవ్ బర్డ్ కిలో రూ.400 ఉండగా, ఇప్పుడు రూ.500కు చేరింది. కాగా, తెలంగాణలో ప్రతి రోజు 11 లక్షల కిలోల చికెన్ అమ్మకాలు జరుగుతాయని తెలంగాణ ఫౌల్ట్రీ ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం ఎండ..రాత్రిపూట చలి ఉండడంతో వాతావరణ హెచ్చుతగ్గులకు కోళ్లు తట్టుకోలేకపోతున్నాయని చెప్పారు. సాధారణంగా ఇంతకు ముందు ఒక కోడి రెండున్నర నుంచి మూడున్నర కిలోల వరకు బరువు వచ్చేదని, ఇప్పుడు వేసవి ప్రభావం వల్ల కిలోన్నర మాత్రమే ఉంటుందని, బరువు తగ్గడంతో ఆ ప్రభావం ధరపై పడుతోందని వివరించారు.

## ఇజ్రాయెల్ అణు కేంద్రంపై ఇరాన్ భీకర దాడి

ఇజ్రాయెల్ అత్యాధునిక రక్షణ వ్యవస్థలను ఛేదించుకుని ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు అణు కేంద్రం సమీపంలో పడటంతో ఆ ప్రాంతంలో భారీ పేలుళ్లు సంభవించాయి. అణు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకోవడంతో అంతర్జాతీయంగా తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఇది మరింత విధ్వంసానికి దారితీయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామంతో ఇజ్రాయెల్ అప్రమత్తమైంది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన భద్రతా కేబినెట్‌తో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇరాన్‌లోని ప్రధాన చమురు, అణు కేంద్రాలపై ప్రతిదాడికి ఇజ్రాయెల్ వైమానిక దళం సిద్ధమవుతున్నట్లు అల్ జజీరా, రాయిటర్స్ వంటి అంతర్జాతీయ వార్తా సంస్థలు నివేదించాయి. ముందుజాగ్రత్త చర్యగా ఇజ్రాయెల్ తమ గగనతలాన్ని తాత్కాలికంగా మూసివేసింది. మరోవైపు, ఇరాన్ చర్యలను అమెరికా తీవ్రంగా ఖండించింది. ఇజ్రాయెల్‌కు పూర్తి రక్షణ కల్పిస్తామని వైట్ హౌస్ ప్రకటించింది. ఈ దాడుల నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది.

## 48 గంటలే గడువు..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా పూర్తిస్థాయిలో, ఎలాంటి బెదిరింపులు లేకుండా తిరిగి తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ఆయన ఓ పోస్ట్ పెట్టారు. "ఇరాన్ 48 గంటల్లో హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవాలి. అలా చేయని పక్షంలో అమెరికా వారి విద్యుత్ ప్లాంట్లను పేల్చివేస్తుంది. అన్నింటికంటే ముందు అతిపెద్ద ప్లాంట్‌తోనే దాడి మొదలుపెడతాం" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అంతకుముందు ఈ వివాదంలో కాల్పుల విరమణకు వస్తున్న పిలుపులను ఆయన తోసిపుచ్చారు. ఈ కీలకమైన వాణిజ్య మార్గాన్ని సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత మిత్రదేశాలు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలదేనని ట్రంప్ అన్నారు. "అమెరికాకు హర్మూజ్ జలసంధితో అవసరం లేదు. ఐరోపా, కొరియా, జపాన్, చైనాలకు అది అవసరం. కాబట్టి వారే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలి" అని విలేకరులతో వ్యాఖ్యానించారు. అదే సమయంలో కాల్పుల విరమణకు ససేమిరా అన్నారు. "ప్రత్యర్థిని పూర్తిగా నాశనం చేస్తున్నప్పుడు కాల్పుల విరమణ చేయరు. మేము ఆ ఆలోచనలో లేము" అని స్పష్టం చేశారు. ఇరాన్ సైనిక సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, వారి వద్ద నౌకాదళం, వైమానిక దళం వంటివి లేవని, వారి నాయకులందరూ హతమయ్యారని ట్రంప్ పేర్కొన్నారు.

## 70 లక్షల మందికి రైతు భరోసా

రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు. ఇవాళ ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి రేపు(సోమవారం) నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. ఈరోజు(ఆదివారం) సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని స్పష్టం చేశారు.

**రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..** రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు. పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు. 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

**పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో..** ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.750 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని ప్రస్తావించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటామని తెలిపారు. కొడంగల్‌లోనూ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదన్నారు. రైతులు పంటల మార్పిడికి కృషి చేయాలని సూచించారు. పంటల మార్పిడికి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.ప్రతి పంచాయతీ అంకాపూర్‌లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు..** కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు అదానీ, అంబానీ వంటివారు మాత్రమే సౌర విద్యుత్ వ్యాపారం చేసేవారని అన్నారు. తమ ప్రభుత్వం మహిళలతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించిందని ప్రస్తావించారు. మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. పిల్లలను ప్రైవేట్ బడుల్లో చదివించాలనే ఆలోచన చేయొద్దని అన్నారు. ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. విద్యార్థులకు పాలు, రాగి, జావ, పౌష్టికాహారం అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## పేదలను కార్మికులను గాలికొదిలేసిన రాష్ట్ర బడ్జెట్ :

కార్యక్రమంలో పాల్గొన్నా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమ రంగాలకు ప్రభుత్వం కోత పెట్టింది అని, ప్రభుత్వం ప్రతిపాదిత బడ్జెట్‌ను సవరించి ఆయా తరగతులకు న్యాయం చేయాలని, రూ.3,24,233 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థికమంత్రి ప్రవేశపెట్టారని 2025–26లో బడ్జెట్‌లో రూ.3,04,000 కోట్లకు పైగా ప్రతిపాదన పెట్టి దాదాపు రూ.26వేల కోట్లు ఖర్చు పెట్టలేదని, ఈ బడ్జెట్ కూడా అదే విధంగా ఉందని, ఆరు గ్యారెంటీల అమలుకు ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవని పేర్కొన్నారు. రైతు భరోసా కు రూ.25 వేల కోట్లు అవసరముంటే, రూ.18 వేల కోట్లు మాత్రమే ప్రతిపాదించారని, మహాలక్ష్మి పథకానికి మహిళలకు రూ.2,500 ఊసే లేదని తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకుపైగా ఇండ్లు లేనివారుంటే, ఈ బడ్జెట్‌లో కేవలం రూ.5,500 కోట్లు మాత్రమే ప్రతిపాదన చేశారని తెలిపారు. గృహ నిర్మాణానికి గతం కంటే కూడా ప్రస్తుత బడ్జెట్‌లో 1,344 కోట్లు కోత పెట్టారూ. విద్యుత్ రంగానికి రూ.326 కోట్లు తగ్గించారనీ, మైనారిటీల, వెనుకబడిన తరగతుల, గిరిజనుల సంక్షేమానికి కేటాయింపులు లేవని ఎస్సీ, ఎస్టీలకు గత ప్రభుత్వం దళిత బంధు కింద రూ.10లక్షల చొప్పున ఇస్తామనగా, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.12 లక్షలు ఇస్తామని చెప్పిందని కానీ బడ్జెట్‌లో కనీసం ఆ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉపాధి, నిరుద్యోగ భృతి ప్రస్తావన లేదనీ అని, విద్యా. వైద్యం ప్రయివేటీకరణను అరికట్టాలంటే నిధులు కేటాయింపులు చేసి ప్రభుత్వ రంగంలో దీన్ని బలపరచాలని కానీ నిధులు నామ మాత్రంగా పెంచినట్టుగా చూయించారూ వాస్తవానికి విద్యా,వైద్యాన్ని ప్రయివేటీకరణ నుంచి అరికట్టడానికి అవి ఏమాత్రం సరిపోవని, నిధులు పెంచాలని అన్నారు. విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడడానికి, దళిత, గిరిజన, బలహీన వర్గాల, మైనారిటీల సంక్షేమానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య, శ్రీశైలం, స్వాతి, యాదవ రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.ల

# ఇండక్షన్ స్టవ్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ లు ప్రజలు వినియోగించే విధంగా చూడండి



## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నంది పత్రిక.....జిల్లాలో గ్యాస్ వినియోగం తగ్గించి ఇండక్షన్ స్టవ్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ లాంటివి ప్రజలు వినియోగించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు.ఆదివారం ఉదయం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఎల్పిజి గ్యాస్ అంశం పై డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గ్యాస్ కొరత ఏర్పడిన సందర్భం వచ్చినట్లు ఐయితే ప్రజల అవసరాలను తీర్చడానికి జిల్లాలో ఇండక్షన్ స్టవ్, సోలార్, ఎలక్ట్రిక్ కుక్కర్ ల సరఫరా ఏ మాత్రం ఉందనే సమాచారం తో ప్రత్యేక ప్రణాళిక ఉండాలన్నారు. హైదరాబాద్ మరియు బెంగళూరులో ఉన్న తయారీ కంపెనీలు మరియు వాటి సరఫరా సామర్థ్యం గురించిన వివరాలు సేకరించాలని కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ ను కలెక్టర్ ఆదేశించారు.ఎందుకంటే మనకు ఇంటి ఇంటికి పైప్‌లైన్ ద్వారా గ్యాస్ సరఫరా కూడా లేదని, కేవలం ఈ ప్రత్యామ్నాయ పద్ధతులు మాత్రమే ఉన్నాయన్నారు. గ్యాస్ సరఫరా కంటే ముందు, కిరోసిన్ ను వంట ఇంధనంగా వాడేవారన్నారు. అందుకు గాను కిరోసిన్ స్టౌవ్‌ల డేటా కూడా కావాలన్నారు. కిరోసిన్ స్టౌవ్‌ల డేటా కూడా సిద్ధం చేసి ఇవ్వాలని కలెక్టర్ కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ ను ఆదేశించారు. ఒకవేళ ప్రభుత్వం కిరోసిన్ ను సరఫరా చేయడానికి సిద్ధంగా ఉంటే, మన దగ్గర డేటా ఉండాలన్నారు. గ్యాస్ వాడకాన్ని తగ్గించి సోలార్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు, ఇండక్షన్ స్టౌలు లాంటి పరికరాలను పంపిణీ చేసే ప్రణాళికను సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ కి కలెక్టర్ సూచించారు. రాబోయే సమావేశం కోసం ప్రస్తుతం ఉన్న గ్యాస్ సరఫరా మరియు కొరత పరిస్థితి, గ్యాస్ వినియోగాన్ని తగ్గించడానికి జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు, సోలార్ కుక్కర్లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు, ఇండక్షన్ స్టౌలు లాంటి పరికరాల ధరలు, ఏజెన్సీల వద్ద వాటి లభ్యత మరియు ఇంకా ఎంత బడ్జెట్ అవసరమవుతుందనే వివరాలు అన్ని టిని క్రోడీకరించు కొని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వంట గ్యాస్ ను ఏ విధంగా పొదుపు చేసుకోవచ్చు , ప్రత్యామ్నాయ పద్ధతులు ఏమిటి అన్న విషయాలు తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశం లో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నీరజ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డి పి ఓ భాస్కర్, డి సి ఎస్ ఓ రాజా రఘువీర్ , ఆర్డిఓ సందీప్ కుమార్, ఇండస్ట్రీస్ ప్రమోషన్ ఆఫీసర్ డానియల్ , ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు , ఏ ఎస్ ఓ వెంకటరాజు , గూడూరు , పత్తికొండ , ఆలూరు, కర్నూలు సి ఎస్ డి టి లు తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ ఉద్యమ కెరటం చైతన్య గంగిరెడ్డి కి నివాళులు..

### గంగిరెడ్డి ఆశయ సాధనకు పునరంకితం అవుదాం. రాయలసీమ సాగునీటి సాధన సమితి.




నంద్యాల ప్రతినిధి. మార్చి 22 . (నంది పత్రిక ):అనంతపురం జలసాధన సమితి ప్రధాన కార్యదర్శి, సాగునీటి ఉద్యమకారుడు చైతన్య గంగిరెడ్డి అకాల మరణం రాయలసీమకు తీరని లోటని వక్తలు పేర్కొన్నారు. నంద్యాలలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రధాన కార్యాలయంలో సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సంస్మరణ సభలో కార్యవర్గ సభ్యులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, రాయలసీమ సాగునీటి హక్కుల సాధనలో ఆయన చూపిన దృఢ సంకల్పం, నిబద్ధత ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నీటి హక్కుల అమలు దిశగా పునరంకితం అవుదామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో యర్రం శంకర రెడ్డి, ఏర్వ రామ చంద్రా రెడ్డి, చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, మహేశ్వర రెడ్డి, మహబూబ్ బాషా, పట్నం రాముడు, రాఘవేంద్ర, అసదుల్లా మియా, నిట్టూరి సుధాకర రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 23 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, మార్చి, 22(నంది పత్రిక):- నేడు (సోమవారం) నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా ఇవ్వడమే కాకుండా, ఆన్లైన్‌లో కూడా సమర్పించవచ్చన్నారు. అర్జీ పరిష్కార స్థితి గురించి తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లోనూ లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని ఆమె చెప్పారు. అర్జీదారులు మొదట తమ మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయంలోని అధికారులకు అర్జీలు ఇవ్వాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలు మాత్రమే జిల్లా కేంద్రంలోని వేదికకు రావలసిందిగా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.



# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



కర్నూలు నంది పత్రిక...... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# మార్చి 23వ తేదీ ( సోమవారం) ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం

### అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి




కర్నూలు నంది పత్రిక.....ఈ నెల 23 వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చుఅర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో

సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది...

### ఎంపీ బస్తిపాటి నాగరాజు

కర్నూలు నంది పత్రిక......దివ్యాంగుల సాధికారతకు,సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు... నగరంలోని సంజయ్ గాంధీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా శారీరక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం మరియు విభిన్న ప్రతిభావంతుల యువసేన అసోసియేషన్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు,భవిత కేంద్రాల ద్వారా విద్య, వైద్య సహాయం, మరియు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సబ్సిడీలను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు..దివ్యాంగులు రాజకీయంగా ఎదగాలన్న లక్ష్యంతో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యేక కోట ఏర్పాటుకు చర్చలు జరుగుతున్నాయన్నారు..ఇక వికలాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ తెలిపారు...అనంతరం ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన సందర్భంగా వికలాంగులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్.టీ.ఆర్ విగ్రహం తో పాటు మోదీ, చంద్రబాబు, పవన్,లోకేష్ చిత్రపటాలకు ఎంపీ నాగరాజు పాలాభిషేకం చేశారు...ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు,వయో వృద్ధుల సహాయ సంస్థ చైర్మన్ గడపూటి నారాయణ స్వామి, జిల్లా శారీరక దివ్యాంగ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగరాజు,విభిన్న ప్రతిభావంతుల యువసేన అసోసియేషన్ అధ్యక్షులు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు...





# సీఎం సహాయ నిధి కింద సాయం

బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 22 : ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అయ్యవారి కోడూరు గ్రామస్తుడికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఆదివారం నాడు బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గ్రామానికి చెందిన జూపల్లి బాలనాగమ్మకు 62 వేల రూపాయల రూపాయల సీఎం సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కును ఎమ్మెల్యే బుడ్డా, ఏ కోడూరు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు పట్టు మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. గతంలో ఇదే కుటుంబానికి చెందిన బాలనాగమ్మభర్త జూపల్లె వెంకట స్వామికి లక్ష్యా 30 వేల రూపాయల చెక్కు ను బుడ్డా రాజశేఖర్ రెడ్డి అందజేయడం జరిగింది. ఒకే కుటుంబంలో భార్యాభర్తలకు చెక్కులు అందడం సంతోషించదగ్గ విషయమని వడ్డు మధుసూదన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

# గతంలో రిలే నిరాహార దీక్షలో కుటుంబ సమేతంగా కూర్చుంటాము అన్న నాయకులు ఎక్కడ?

**ఆదోని జిల్లా విషయంలో అధికార ప్రతిపక్ష పార్టీల తమ వైఖరి పత్రిక ముఖంగా ప్రకటించాలి**

**ఆదోని జిల్లాసాధనకై రిలే నిరాహార దీక్షలులో కుటుంబ సమేతంగా కూర్చున్న పగడాల కోదండ విద్యార్థి సంఘ నాయకులు బి డిఎస్ ఎఫ్ పగడాల రమేష్**

ఆదోని ప్రతినిధి నంది పత్రిక ఆదోని జిల్లా విషయంలో అధికార ప్రతిపక్ష పార్టీల తమ వైఖరిని పత్రిక ముఖంగా ప్రకటించాలని, గతంలో ఆదోని జిల్లా కోసం రాజకీయ నాయకులు కుటుంబ సమేతంగా రిలే నిరాహార దీక్షలులో కూర్చుంటామని చెప్పి ఇప్పుడు ఎక్కడ ఉన్నారని బీడీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పగడాల రమేష్ అన్నారు కర్నూలు జిల్లా ఆదోనిపశ్చిమ ప్రాంతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల నిలయం, అభివృద్ధికి నోచుకోలేని ప్రాంతం అందుకే ప్రజల ఆకాంక్ష ఆదోని జిల్లా కావాలి.127 వ రోజు రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలపడానికి వచ్చిన ఆదోని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, సిపిఐ వీరేష్, బిజెపి నాయకులు రమేష్ యాదవ్, విద్యార్థి సంఘం నాయకులు నాగరాజ్, బిజెపి నాయకులు పగడాల కిరణ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బండారి హనుమంతు, దాసరి నరేష్ ఆదోని జిల్లాకు మద్దతు తెలుపుతూ దీక్షకు సంఘీభావం తెలిపారు.ఆదోని జిల్లా ప్రకటించే ఆంతవరకు కొనసాగించాలని జేఏసీ నాయకులకు తెలియజేశారు. కర్నూలు పశ్చిమ ప్రాంతంలోనే ప్రజలకు నీటి , వైద్యం , విద్య , ఉపాధి , రవాణా , భూ సమస్యలలి పరిష్కారం కావాలంటే, కష్టాలను అధిగమించాలంటే తక్షణమే ఆదోని జిల్లాను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ బందులు, ఐదు నియోజకవర్గాల బందులు,వంట వార్పు, యువ గళం స్థూపం వరకు పాదయాత్రలు, బైక్ యాత్రలు, రాజకీయ నాయకుల ఇళ్ళ ముట్టడిలు చేయడం జరిగింది. అయినప్పటికీ పాలకపక్షం, ప్రతిపక్షంలో ఎటువంటి చలనం లేకపోవడం చాలా బాధాకరం. ఐతే ఐదు నియోజకవర్గాలను పాలించినటివంటి నాయకులు ఈ ఐదు నియోజకవర్గాల ప్రజల రుణం తీర్చుకోవాలని ఆదోని జేఏసీ డిమాండు చేస్తుంది.ఇప్పటికైనా నిద్రమత్తులో ఉన్నటువంటి కర్నూలు పశ్చిమ ప్రాంత రాజకీయ నాయకులు మేలుకోవాలి. ఆదోని జిల్లా ఉద్యమానికి మద్దతు తెలపాలి. ప్రజల మద్దతు కూడగట్టుకొని వాళ్ళ యొక్క బలం నిరూపించుకొని కార్పొరేషన్ చైర్మన్ పదవులు, డైరెక్టర్ పదవులు, జిల్లా అధ్యక్షులు పదవులు అందిపుచ్చుకుంటున్నారు. కానీ ప్రజల ఓట్ల ద్వారా వివిధ రకాల పదవులు అనుభవిస్తున్నటువంటి రాజకీయ నాయకులు ప్రజలకు నిత్యం అవసరమైనటువంటి విద్యా, వైద్యం, నీరు, ఉపాధి కల్పించలేకపోతున్నారు. అదేవిధంగా ఈరోజు కుటుంబ సమేతంగా 127 వ రోజు రిలే నిరాహార దీక్షలో కూర్చున్న పగడాల కోదండ కుటుంబ సభ్యులు పగడాల జానకమ్మ , పగడాల అనిల్ కుమార్, పగడాల శైలజమ్మ, పగడాల మమత, ఆర్ భాగ్యశ్రీ, ఆర్ సాయి పల్లవి, పగడాల అనిత్య, పగడాల ఈశా లు కూర్చున్నారు.పగడాల కోదండ, పగడాల రమేష్ సుభాష్ చంద్రబోస్, రామాంజనేయులు, వైపి నాగరాజు, సుగుణమ్మ,గోవిందరాజులు, హైకోర్టు అడ్వకేట్ బి రామాంజనేయులు, బీఎస్పీ రామలింగయ్య, గుమ్మాల బాలస్వామి, జగన్, నరేష్ యాదవ్, దాసరి నరేష్లి తదితరులు పాల్గొని ఈరోజు రిలే నిరాహార దీక్షను విజయవంతం చేశారు



## శాలివాహనుడి స్ఫూర్తితో కుమ్మరులు రాజ్యాధికారం చేపట్టాలి



హైదరాబాద్. మార్చి 22 . (నంది పత్రిక ):శాలివాహన ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ టాంక్ బండ్ వేదికగా శాలివాహనుడి జయంతి వేడుకలు ఘణంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ అధ్యక్షులు 'తెలంగాణ ఎకనామిక్ ఫోరం అధ్యక్షులు రచయిత' కాలమిస్ట్' నేదునూరి కనకయ్య ప్రసంగిస్తూలి శాలివాహనుడు కుమ్మరుల ముద్దు బిడ్డని చారిత్రక పురుషుడని , భారతదేశంను పాలించిన రాజులలో గొప్పవాడని ఈ వీరుని పేరున శాలివాహన శకం ప్రారంభమైందని , విదేశీ రాజుల గుండెల్లో నిద్రపోయిన సింహస్వప్నమని బహుజనులకు స్ఫూర్తి ప్రదాత విక్రమార్కున్ని జయించిన వీరుడు కుమ్మరులు,బహుజనులు శాలివాహనుడిని స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాధికారం చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గౌరవ అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దాశరథి సాహిత్య అవార్డ్ గ్రహీత ప్రముఖ రచయిత అన్నవరం దేవేందర్( బువ్వ కుండ దీర్ఘ కవిత రచయిత)లి మాట్లాడుతూ కుమ్మర కులంలో జన్మించిన శాలివాహనుడు రాజ్యం ఏలడశీ ఆదర్శనీయమన్నారు.శాతవాహనులే శాలివాహనులని దక్షిణ భారతదేశం పాలించడంతో పాటు ఉజ్జయినినీ రాజదానిగా చేసుకునీ ఉత్తర భారతదేశంను పాలించిన విక్రమార్కున్ని ఓడించగా భారతదేశం అంతా శాలివాహనుడి ఏలుబడిలోనికి వచ్చిందన్నారు.తెలంగాణ బీసీ రచయితల సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ రచయిత గాజోజు నాగభూషణం మాట్లాడుతూ శాతవాహనులు కోటిలింగాలను, ప్రతిష్ఠానపురంను,ధాన్యకటకంలను రాజదానులుగా చేసుకుని 400 సం"రాలకు పైగా 32 మంది రాజులు పాలించారు అని అన్నారు.డిగ్రీ కాలేజీ తెలుగు లెక్చరర్ రచయిత బుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూహాలుడు,గౌతమిపుత్ర శాతకర్ణి, పులోమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి ముఖ్యులనీ, స్త్రీల అభివృద్ధికి సంక్షేమానికి అత్యంతగౌరవం ఇచ్చారన్నారు.శాలివాహనుడు 400,000వేలకు పైగా పద్యాలు రచించారనీ రాజకవనీ అన్నారు.కుమ్మర సంఘాల నాయకులు మాట్లాడుతూ కుమ్మరులు ఐక్యంకావాలని ఐక్యతతో బలంపుంజుకునీ చైతన్యమై శాలివాహనుడిని ఆదర్శంగా తీసుకొని ఆత్మగౌరవంతో హక్కుల రక్షణకు ముందుకు సాగాలన్నారు.కుమ్మర సామాజిక వర్గానికి చెందిన మహాపురుషులు శాస్త్రవేత్తలు రచయితల వర్ధంతులు 'జయంతుల నిర్వహణలో బి 'సి వర్గాలను బహుజనులు భాగస్వాములు చెయ్యటానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.శాలివాహన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని కోరుతూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయనైనది.బిక్షపతి లక్ష్మీనారాయణ జి పి రావు శ్యాంకుమార్ శ్రీనివాస్ రూపేష్ పూర్ణచందర్ మహేందర్ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.శాలివానుని విగ్రహానికి పూల మాల వేసిజయంతిఉత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు**

వై ఎస్ ఆర్ కడప, చ బ్యూరో చీఫ్ మార్చి22: నంది పత్రిక ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించు కోవాలని డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీఖిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 23 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు.అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు.సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు.
నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్ర+=గా)" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారులి

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:** డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు

ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 22 పేద ప్రజలకు ఓ వరం లా ముఖ్యమంత్రి సహాయనిధి కింద బాధిత ప్రజలకు ఆర్థిక సహాయం అందుతూ ఉంది. రాజకీయాలకు అతీతంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సాయం అందజేయడంలో చొరవ చూపుతూ ఉన్నారు. శ్రీశైలం నియోజకవర్గం లో ఆదివారం బుడ్డా స్వగృహమైన వేల్పనూరు గ్రామంలో 63 మంది బాధితులకు 48 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ పంపిణీ చేశారు. అనారోగ్యాల పాలై ఆసుపత్రులలో చికిత్సలు పొందిన బాధితులకు ఆయా గ్రామ నాయకుల సమక్షంలో సాయం అందజేసి ఎమ్మెల్యే బుడ్డా పేద ప్రజల అభిమానాన్ని చూరగొంటూ ఉన్నారు. బండి ఆత్మకూరు చెందిన పసుపుల చాంద్ భాష కు 89 వేల 380 రూపాయల చెక్కును అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డికి 34 వేల రూపాయల చెక్కును అందించారు. కడమల కాలువ గ్రామానికి చెందిన కొప్పుల మేరీకి లక్ష పదివేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే బుడ్డా అందజేశారు. వీరితోపాటు నారాయణపురం, పరమటూరు, బి కోడూరు,పార్నపల్లి గ్రామాలకు చెందిన బాధితులకు కూడా చెక్కులను అందజేశారు. ఆయా గ్రామాలకు చెందిన నాయకుల సమక్షంలో బాధితులు చెక్కులను అందుకున్నారు. నెలలో రెండు దఫాలుగా ఆయా గ్రామాల బాధితులు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను అందుకుంటూ ఉన్నారు. అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధితులను ఆదుకుంటూ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఆర్థిక సహాయం మంజూరు చేయిస్తూ ఉన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి ఆయా గ్రామాల బాధితులు కృతజ్ఞతలు తెలుపుతూ ఉన్నారు.



# చంద్రపల్లెలో వృషభ రాజాల సమరం 29న భారీ ఎడ్ల బండ్ల లాగుడు పోటీలు

నంది పత్రిక ప్యాపిలి మండలం, చంద్రపల్లె గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం వద్ద శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ఈ నెల 29-03-2026 ఆదివారం నాడు భారీ ఎడ్ల బండ్ల లాగుడు పోటీలు రాతిదూలము పందెము నిర్వహించనున్నారు. సీనియర్ విభాగంలో నిర్వహించనున్న ఈ పోటీలలో గెలుపొందిన వృషభ రాజములకు భారీ నగదు బహుమతులు అందజేయనున్నట్లు గ్రామ పెద్దలు మరియు కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పోటీల్లో ప్రథమ బహుమతి రూ. 50,016/-, ద్వితీయ బహుమతి రూ. 40,016/-, తృతీయ బహుమతి రూ. 30,016/-, నాల్గవ బహుమతి రూ. 20,016/-, ఐదవ బహుమతి రూ. 15,016/-, ఆరవ బహుమతి రూ. 10,016/-, ఏడవ బహుమతి రూ. 6,016/- తో పాటు రూ. 5,000/- విలువైన కన్సోలేషన్ బహుమతి కూడా అందజేయబడుతుంది. పోటీలో పాల్గొనే వారు ఉదయం 8:30 గంటలకు చీటీలు తీసుకోవాలని, ప్రవేశ రుసుము రూ. 500/ నిర్ణయించామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి జతకు 20 నిమిషాల సమయం కేటాయించడం జరుగుతుందని, కమిటీ నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి, కోట్ల సుజాతమ్మల ఆశీస్సులతో జరగనున్న ఈ పోటీలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. మరింత సమాచారం కోసం 9000073841 చిరంజీవి, 9494084380 (ఎం. సురేష్) నంబర్లను సంప్రదించగలరు.



## అక్రమ ఫిషింగ్ బోట్లతో వేటను ఆపేయండి.. తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కారు విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి తమిళనాడుకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు అక్రమంగా ప్రవేశించి వేట సాగించడంపై ఏపీ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై తమిళనాడు ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపింది. తమిళనాడు బోట్ల చొరబాట్లను నివారించేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఏపీ ఫిషరీస్ కమిషనర్ రామ శంకర్ నాయక్, తమిళనాడు ఫిషరీస్ అండ్ ఫిషర్మెన్ వెల్ఫేర్ డైరెక్టర్కు లేఖ రాశారు. తమిళనాడు బోట్ల అక్రమ ప్రవేశం యథేచ్ఛగా కొనసాగుతోందని, దీనివల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ చొరబాట్లు శాంతిభద్రతల సమస్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జులవ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్లో జరిగిన ఓ సంఘటనను ఆయన తమిళనాడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల అదుపులో ఉన్న నాలుగు ఫిషింగ్ బోట్లను పుదుచ్చేరికి చెందిన మత్స్యకారులు బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ ఘటన కారణంగా తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని 162 మత్స్యకార గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొందని వివరించారు.

ఇదే సమస్యపై 2022, 2023, 2025 సంవత్సరాల్లో కూడా లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తమిళనాడు బోట్లు ఏపీ జలాల్లో ట్రాలింగ్ వంటి విధ్వంసకర పద్ధతుల్లో వేట సాగించడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని రామ శంకర్ నాయక్ తెలిపారు.

దీనివల్ల తాబేళ్లు, ఇతర అంతరించిపోతున్న సముద్ర జీవుల మరణాలు పెరిగి, వాటి కళేబరాలు ఏపీ తీరానికి కొట్టుకొస్తున్నాయని లేఖలో వివరించారు.

# అలరించిన బాలమేళా





నంద్యాల ప్రతినిధి. మార్చి 22 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా, సంఘమిత్ర సేవా సమితి, సేవా బస్తీల్లో, పాఠశాల విద్యార్థుల కొరకు, పాఠశాల సమయం తరువాత నిర్వ హిస్తున్న అభ్యాసికల బాలమేళా (వార్షికోత్సవం) స్థానిక ప్రథమ నంది కళ్యాణమండపంలో వైభవంగా జరిగింది.అన్న దానం మహా దానం విద్యా దానం అంతఃపరః అన్నది ఆర్యోక్తి ఆకలిగొన్న వాడికి సంతృప్తి కరంగా అన్నం పెట్టడం అన్నది చాలా గొప్ప విషయం. అందుకే ఆ దానాన్ని మహా దానం అన్నారు.దానికంటే విద్యా దానం గొప్పదెలా అయ్యిందంటే, ఒక్క పూట భోజనం పెడితే ఆరు గంటల తరువాత మళ్లీ ఆకలేస్తుంది. ఇంకెవరైనా దాత రాక పోతాడా అని దిక్కులు చూస్తాడు. అదే ఆ అన్నం సంపాదించుకునే విద్యా దానం చేస్తే, జీవిత మంతా తన కడుపు నింపు కోవటమే కాదు, తన తోటి నలుగురికి ఉపాధి చూపి వారి కడుపులు కూడా నింప గలడు.మన సంఘమిత్ర సేవా సమితి మనందరి సహకారంతో ఎన్నో ఉదాత్తమైన సేవా కార్యక్రమాలతో పాటు, సేవా బస్తీల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు అభ్యాసికలు (ఉచిత ట్యూషన్ సెంటర్లు) ఏర్పాటు చేసి వారికి చదువుతో పాటు, తల్లి దండ్రులను, పెద్దలను, సమాజాన్ని, దేశాన్ని గౌరవించి, ప్రేమించే ఆదర్శవంతమైన సంస్కారాన్ని అందించి బస్తీ లలో ఉన్న విద్యార్థుల సర్వాంగీణ వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నది.వారు అక్కడ పొందిన సంస్కారాన్ని బాల మేళాలు ఏర్పాటు చేసి సమాజానికి పరిచయం చేయడం ఆనవాయితీ.సదరు కార్యక్రమం ఆదివారం ఉదయం గౌరవ అతిథుల జ్యోతి ప్రజ్వలన, అర్చన, మాలార్పణ, భగవాధ్వజ ఆవిష్కరణ తదుపరి సంఘమిత్ర ప్రారంభం నుండి చేపట్టిన అనేక సామాజిక సేవా కార్యక్రమాల ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభోత్సవం జరిగింది. అతిథులను సగౌరవంగా సంఘమిత్ర విద్యార్థుల ఘోష్ ప్రదర్శనతో వేదిక వద్దకు ఆహ్వానించడం జరిగింది.తదుపరి సంఘమిత్ర అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథి ప్రముఖ వ్యాపార వేత్త వంకదార శివప్రసాద్, లైఫ్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ లక్ష్మీ సౌజన్య, రామకృష్ణ విద్యాసంస్థల డీన్ శ్రీమతి గడ్డం ప్రగతి, ప్రముఖ వ్యవసాయ దారులు శ్రీ దేవన వెంకట రెడ్డి, ప్రధాన వక్త, క్షేత్ర సేవా ప్రముఖ్ మాన్య శ్రీ ఎక్కా చంద్ర శేఖర్ తదితరులు వేదికపై ఆసీనులయ్యారు.చిన్నారుల ప్రదర్శనలు సనాతన సంస్కృతీ సంప్రదాయాలను, ఆధ్యాత్మిక సంపదను, పర్యావరణ పరిరక్షణ, దేశానికి పట్టుకొమ్మలైన గ్రామీణ కళలైన, కోలాటం, యోగచాప్ లాంటి కళలను, శాస్త్రీయ నృత్యాలను సభికులకు పరిచయం చేస్తూ ఆద్యంతం ఉల్లాసోత్సాహాలతో ఉర్రూత లూగించాయి.ప్రధాన వక్త సందేశంలో ప్రభుత్వం కోట్ల బడ్జెట్ తో సంపూర్ణంగా చేయలేని ఎన్నో సామాజికోద్ధరణ కార్యక్రమాలను, సామాజిక భాగస్వామ్యంతో ఎన్నో రెట్లు విలువైన సామాజిక ఉద్ధరణ కార్యక్రమాలు చేయవచ్చని సేవా భారతి (సంఘమిత్ర) నిరూపించిందని తెలియ జేశారు. సంఘమిత్ర సాధించిన స్ఫూర్తిదాయకమైన విజయ గాథలను వివరించారు. సదరు కార్యక్రమంలో సంఘ్ జ్యేష్ట కార్యకర్తలు, సంఘమిత్ర కార్యవర్గ సభ్యులు, హితైసులు, అభ్యాసికల విద్యార్థులు, వారి తల్లి దండ్రులు, ఆయా గ్రామాల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయం కోసం శ్రమించిన అభ్యాసికల ఉపాధ్యాయులను డాక్టర్ లక్ష్మీ సౌజన్య సత్కరించారు.








## లయన్స్ క్లబ్ చలివేంద్రం ప్రారంభం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా




నంద్యాల ప్రతినిధి. మార్చి 22 . (నంది పత్రిక ):నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకుని బాలాజీ కాంప్లెక్స్ లో కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ చలివేంద్రాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, సోమేశుల నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చల్లటి నీటిని ప్రజలకు అందుబాటులో ఉంచాలని చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. ప్రజలు నీటిని పొదుపుగా వాడడం అవసరమన్నారు. అనవసరంగా నీటిని వృధా చేయకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రాణాధారమైన నీటిని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీ వి రమణయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షు లు చంద్రమోహన్, సీనియర్ సభ్యులు మేడం చంద్రశేఖర్, రామయ్య, కళారాధన సభ్యుడు శివరామిరెడ్డి, నారాయణరెడ్డి, బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బలుసులమ్మ తల్లి అమ్మవారి మహా కుంభాబిషేక పూర్వక జాతర మహోత్సవం కార్యక్రమము

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ






కర్నూలు నంది పత్రిక.... తాడేపల్లి గూడెం లో శ్రీ శ్రీ శ్రీ బలుసులమ్మ తల్లి అమ్మవారి మహా కుంభాబిషేక పూర్వక జాతర మహోత్సవం కార్యక్రమము డాక్టర్ బ్రహ్మశ్రీ గురజాడ ఆనంద కుమార్ (+ఖ) అధ్యక్షతన వారి స్వగృహం నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ తొలి స్పీకర్ నేటి శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ బ్రహ్మశ్రీ సిరికొండ మధుసూదనాచారి , అడిషనల్ పోలీస్ కమిషనర్ హైదరాబాద్ బ్రహ్మశ్రీ కె. ఎం. కిరణ్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ , పాల్గొని బలుసులమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు మోదేపల్లి నాగు , కర్రి అప్పలస్వామి, ఫణీంద్ర కుమార్ , మరియు బ్రహ్మశ్రీ ధనాలకోట శోభన్ బాబు , ఫోరం ఫర్ డెమోక్రసీ ఏపీ కన్వీనర్ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ ఎం.డి, సుతారు రాఘవేంద్ర , విశ్వబ్రాహ్మణ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది...

## యర్రగుంట్ల పల్లిలో మార్చి 28న రాష్ట్ర స్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు



నందిపత్రిక –ప్యాపిలి ప్యాపిలి మండలం యర్రగుంట్ల పల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ఈనెల 28వ తేదీన భారీ ఎత్తున 'కిలారి దేశపు ఎడ్ల బండలాగుడు పోటీలు' రాతి దూలాల లాగుడు నిర్వహించనున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు అందజేయనున్నారు.

ప్రథమ బహుమతి రూ. 30,000 దాత పోతిరెడ్డి రజనీ కాంత్ రెడ్డి

ద్వితీయ బహుమతి రూ. 20,000 దాతలు మెట్టు మనోహర్ రెడ్డి, పొతి రెడ్డి భరత్ రెడ్డి

తృతీయ బహుమతి రూ. 15,000 గ్రామ ప్రజల సహకారం

నాల్గవ బహుమతి రూ. 10,000 దాత: బొడెపాటి నాగభూషణ్ రెడ్డి ఇవే కాకుండా ఐదు నుంచి ఎనిమిదో స్థానం వరకు నిలిచిన జతలకు కూడా నగదు ప్రోత్సాహకాలు అందించనున్నారు. నిర్వాహకుల వివరాల ప్రకారం, ఈ పోటీల్లో పాల్గొనే వారు రూ. 500 ప్రవేశ రుసుము చెల్లించాల్సి ఉంటుంది. ఎడ్ల ప్రదర్శనలో కేవలం 6 మంది మాత్రమే పాల్గొనాలి. మూడు చర్మ కోలలను మాత్రమే వాడాలని, కమిటీ నిర్ణయమే ఫైనల్ అని స్పష్టం చేశారు. ప్రదర్శనకు కావాల్సిన సామాగ్రిని ఎడ్ల యజమానులే స్వయంగా తెచ్చుకోవాలి. పోటీలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9542774587, 9391825830 6302534018 నంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ వేడుకకు నియోజకవర్గంలోని రైతులు, పాడిప్రియులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.

## మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల సందడి



మహానంది మార్చి 22 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు మహానందికి తరలివచ్చారు. స్థానిక కోనేరులలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి గంట సమయం పడుతోంది. మహానంది ఆలయంతో పాటు గరుడ నంది, వినాయక నందిలో భక్తులు పూజలు నిర్వహించుకుంటున్నారు. ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు.



## అడవుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత డీఆర్వో హైమావతి




మహానంది,మార్చి 22 (నంది పత్రిక):- అడవుల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మహానంది డిప్యూటీ రేంజ్ అధికారి హైమావతి తెలిపారు.ఆదివారం మహానంది లోని అటవీ పర్యావరణ పరిరక్షణ కేంద్రంలో అడవులను రక్షించుకోవడం మరియు అడవి జంతువులను కాపాడుకోవడంపై స్థానిక ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ అడవులను రక్షించుకోవడం వల్ల వర్షాలు పడి పంటలు పండుతాయన్నారు.కాలుష్యం బాగుంటుందని అన్నారు. అలాగే అడవి జంతువులను వేటాడటం నేరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణ, ఎఫ్బీఓలు శ్రీనివాసులు,బాలుడు, తదితరులు పాల్గొన్నారు.

## సైరన్ల మధ్యే జీవితం...

ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితులు భయం, ఆందోళనలతో నిండిపోయాయని, ఏ క్షణంలోనైనా తమపై క్షిపణులు విరుచుకుపడతాయనే భయంతో అక్కడి పౌరులు జీవిస్తున్నారని భారత–ఇజ్రాయెల్ ఇన్‌ఫ్లుయెన్సర్ రెవిటల్ మోజెస్ ఆవేదన వ్యక్తం చేశారు. సైరన్ల శబ్దాల మధ్యే ఇజ్రాయెల్ ప్రజల జీవితం సాగిపోతోందని ఆమె తెలిపారు. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "మేం ఇక్కడ సైరన్ల మధ్యే మా జీవితాలను కొనసాగిస్తున్నాం. నిత్యావసరాలు కొనాలన్నా, వీడియోలు చేయాలన్నా, ఉద్యోగాలు, పిల్లల చదువులు.. అన్నీ సైరన్ల మోతల మధ్యే జరుగుతాయి. క్షిపణులు వర్షంలా కురుస్తున్నప్పుడు ప్రజలు ఇళ్లలోనే, షెల్టర్లకు దగ్గరగా ఉండటానికి ప్రయత్నిస్తారు.

## ఇక్కడో అద్భుతం జరిగింది... ఎవరూ చనిపోలేదు: నెతన్యాహు

ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఆదివారం దక్షిణ ఇజ్రాయెల్‌లోని అరాడ్ నగరాన్ని సందర్శించారు. ఇరాన్ ప్రయోగించిన మిస్సైల్ పడిపోయిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. "నేను ఇక్కడ అరాడ్‌లో ఉన్నాను. ఇక్కడో అద్భుతం జరిగింది, ఎవరూ చనిపోలేదు. కానీ మనం కేవలం అద్భుతాలపై ఆధారపడదల్చుకోలేదు. ఈ పోరాటంలో మనమే గెలుస్తున్నాం, శత్రువును అణిచివేస్తున్నాం" అని నెతన్యాహు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 48 గంటల్లో జరిగిన ఘటనలు ఇరాన్ ప్రపంచ భద్రతకు ఎంత ప్రమాదకరమో నిరూపిస్తున్నాయని హెచ్చరించారు. అరాడ్, డిమోనా నగరాల్లోని పౌర ప్రాంతాలే లక్ష్యంగా ఇరాన్ మిస్సైళ్లతో దాడి చేసిందని, ఈ దాడుల్లో సుమారు 200 మంది గాయపడ్డారని తెలిపారు. అరాడ్‌లో రెండు భవనాల మధ్య క్షిపణి పడినా ప్రాణనష్టం జరగకపోవడం అదృష్టమని, కానీ పౌరులను చంపడమే ఇరాన్ ఉద్దేశమని ఆయన ఆరోపించారు. ఇటీవల ఇరాన్ ప్రయోగించిన ఖండాంతర బాలిస్టిక్ మిస్సైల్ (ఐసీబీఎమ్) హిందూ మహాసముద్రంలోని డీగో గార్సియా సైనిక స్థావరంపై పడిందని, అది 4,000 కిలోమీటర్లు ప్రయాణించిందని నెతన్యాహు పేర్కొన్నారు. "ఇరాన్ ఇప్పుడు యూరప్ లోతుల్లోకి కూడా చేరగల సామర్థ్యం కలిగి ఉంది. వారు అందరినీ తమ పరిధిలోకి తెచ్చుకున్నారు" అని ఆయన హెచ్చరించారు.

# సండే సందడితో ప్రజల్లో ఆనందం



కర్నూలు నంది పత్రిక.... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్న 'హ్యాపి సండే' కార్యక్రమ సందడితో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం డాక్టర్స్ కాలనీలోని సంస్కృతి ఉద్యానవనంలో హ్యాపీ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు, ఉద్యోగులు స్టెప్పులతో అదరగొట్టారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్ హుస్సేన్, డ్యాన్స్ మాస్టర్ రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## హర్మ్యూజ్ తెరిచే ఉంది... ట్రంప్ అల్టిమేటానికి ఇరాన్ కౌంటర్

హర్మ్యూజ్ జలసంధిని అన్ని దేశాల నౌకల కోసం తెరిచే ఉంచామని, అయితే తమ శత్రు దేశాలకు చెందిన నౌకలను మాత్రం అనుమతించబోమని ఇరాన్ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన 48 గంటల అల్టిమేటం నేపథ్యంలో టెహ్రాన్ ఈ కీలక ప్రకటన చేసింది. సమన్వయంతో ముందుకు వచ్చే ఇతర దేశాల నౌకలు సురక్షితంగా ప్రయాణించవచ్చని తెలిపింది. అంతర్జాతీయ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఓ)లో ఇరాన్ సీనియర్ ప్రతినిధి అలీ మౌసావి ఈ విషయాలను వెల్లడించారు. జలసంధిలో ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితులకు అమెరికా, ఇజ్రాయెల్లే కారణమని ఆయన ఆరోపించారు. తాము దౌత్యానికే ప్రాధాన్యత ఇస్తామని, అయితే దురాక్రమణలను అడ్డుకోవడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. నావికుల భద్రత కోసం ఐఎంవోతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మరోవైపు, 48 గంటల్లోగా హర్మ్యూజ్ జలసంధిని పూర్తిగా తెరవాలని, లేనిపక్షంలో ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా హెచ్చరించారు. ప్రపంచంలోని మొత్తం చమురు రవాణాలో దాదాపు ఐదో వంతు ఈ జలసంధి నుంచే జరుగుతుంది. దీంతో ఇక్కడ ఎలాంటి అంతరాయం ఏర్పడినా అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.

# ఏళ్ల తరబడి ఆధునీకరణకు నోచుకోని సప్రేన్ వాగు.



వందలాది ఎకరాలు నీటి ముంపున కు గురై నష్టపోతున్న రైతన్నలు.

కన్నెత్తి చూడని నీటిపారుదల శాఖ అధికారులు.

ఆధునీకరణ గురించి పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు.

ఇప్పటికైనా స్పందించి సప్రైన్ వాగు ఆధునికరణ చేపట్టి రైతులను ఆదుకోవాలి.

**జూపాడుబంగ్లా: మార్చి:22: (నంది పత్రిక)** ఆరుగాలం కష్టించి పంటలు సాగు చేసుకున్న రైతన్నలకు ప్రతి ఏటా వర్షాకాలంలో వందలాది ఎకరాల్లో సాగుచేసిన పంటలు వర్షపు నీటి ముంపుకు గురవడంతో రైతన్నల ఆశలు నీరు కారుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా ఆధునీకరణకు నోచుకోకపోవడంతో రైతుల ఆశలు అడియాశలు అవుతున్నాయి. రైతు సమస్యలు పట్టించుకోవడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జూపాడు బంగ్లా మండల పరిధిలోని ఎన్ఎస్సి ఫారం లోని సప్రేన్ వాగును గత 30 ఏళ్లుగా ఆధునికరించకపోవడం తో రైతులు ప్రతి ఏటా సాగుచేసిన పంటలను వర్షాకాలంలో వాగు నుండి వర్షపు నీరు బయటికి వెళ్లే దారి లేక పంట పొలాలు మొత్తం నీటిముంపు నకు గురి అవుతుండడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సప్రైన్ వాగును ఆధునికరించకపోవడంతో వందలాది ఎకరాలు నీటిమొంపుకు గురై రైతన్నలు కంటతడి పెట్టుకోవడం తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. సప్రైన్ వాగు పూడికతో పాటు ఏపుగా పెరిగిన చెట్లు,ముళ్లపదలు నీటిపారుదలకు అడ్డంకిగా మారాయి. వర్షాకాలంలో పొలాల నుండి వచ్చే వర్షపు నీరు అంతా సప్రేన్ వాగులోకి చేరి రైతుల పంట పొలాలు నీటిమొంపునకు గురవుతున్నాయి ఈ కాలంలో ఈ కాలంలో పొలాలు పొలాలు నీటి ముంపు నకు గురవుతున్నాయి. ఈ కాలంలో సప్రైన్ వాగులో చేరిన వర్షపు నీరు ఎటు వెళ్లేందుకు దారి లేకపోవడంతో రైతుల పొలాలు నీటి ముంపునకు గురవుతున్నాయి. ఈ విషయంపై నీటిపారుదల శాఖ అధికారుల కు, ప్రజా ప్రతినిధులకు ఎన్నో పర్యాయాలు రైతులు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువయ్యారు. వచ్చే వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని సప్రైన్ వాగు ఆధునికరణ చేపట్టి రైతుల పంట పొలాలు నీటి ముంపుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని నంద్యాల జిల్లా కలెక్టర్,నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్యకు, నీటిపారుదల శాఖ అధికారులకు రైతులు ముందుగానే మొరపెట్టుకుంటున్నారు. వేసవికాలంలో నైనా సప్రేన్ వాగు పూడికతీత అలాగే ముళ్లపొదలను తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లిపోయే విధంగా పనులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



## సప్రేన్ వాగు ఆధునీకరించి పంట పొలాలను కాపాడాలి...



రైతు బోయపుల్లన్న, భాస్కరపురం

ప్రతి ఏటా పంటలను సాగు చేసి వర్షాకాలంలో సప్రైన్ వాగు నీరంతా పొంగి పొర్లడంతో అప్పులతో సాగుచేసిన పంట అంతా మునిగిపోవడంతో ప్రతి ఏటా తాము నష్టపోవడం తప్పడం లేదు. 30 ఏళ్లుగా ఇదే దుస్థితి ఎదుర్కొంటున్నామన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ అధికారులు సప్రైన్ వాగును ఆధునికరించి వర్షపు నీరు బయటకు సాఫీగా వెళ్లే విధంగా చర్యలను చేపట్టి తమను ఆదుకోవాలని భాస్కరపురం గ్రామానికి చెందిన బోయ పుల్లన్న ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతులను ఆదుకోవడంలో ప్రజాప్రతినిధులు విఫలం...



రైతు గొల్ల చిన్న కోటేశ్వరుడు భాస్కరాపురం

ప్రతి ఏటా సాగు చేసిన పంట పొలాలు సప్రైన్ వాగులో లోకి వచ్చే వర్షపు నీటితో పంట పొలాలు నీటి ముంపుకు గురవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని రైతు గొల్ల చిన్న కోటేశ్వరుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సప్రైన్ వాగులోముళ్లపదలు,పూడిక ఉండడంతో వర్షపు నీరు బయటకు వెళ్ళక తమ పంటలనుముంచుతున్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రాతకోట,లక్ష్మాపురం, భాస్కరపురం రైతులను ఆదుకోవాలని మొర పెట్టారు.

## యువత సమావేశం వైఎస్ఆర్సీపీకి అండగా నిలవాలని ఆదిత్య రెడ్డి పిలుపు



**బద్వేల్ మార్చి 22 (నంది పత్రిక):** బద్వేల్ మండలం బయనపల్లె గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళం అధ్యక్షుడు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో యువతతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి హాజరై యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు పేద విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని విమర్శించారు. అలాగే వైఎస్ఆర్సీపీ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలపై ఒత్తిడులు ఉన్నప్పటికీ ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకుండా పార్టీకి అండగా నిలవాలని యువతకు పిలుపునిచ్చారు. “మీకు ఎలాంటి సమస్య వచ్చినా మీ వెంట నేను ఉంటాను” అంటూ ఆదిత్య రెడ్డి భరోసా ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కృషి చేయాలని, 2029లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, రవి కుమార్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మాపురంలో వంట గ్యాస్ సిలిండర్ కోసం బారులు తీరిన జనాలు



**మహానంది మార్చి 22 (నంది పత్రిక):-** ఒకప్పుడు నీటి కోసం క్యూలైన్లలో బిందెలు దర్శనం ఇచ్చేవి.ఇప్పుడు ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావంతో క్రూడాయిల్ కొరతతో భారత్ గ్యాస్ సిలిండర్లు క్యూలైన్లలో దర్శనమిస్తున్నాయి.మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో బిస్మిల్లా భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ సిలిండర్లతో ప్రజలు బారులు తీరారు.ప్రభుత్వం గ్యాస్ సిలిండర్లు కొరత లేదంటున్న అక్కడక్కడ ఏజెన్సీల నుంచి తగినంత సరఫరా జరగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తిమ్మాపురంలో భారత్ గ్యాస్ డోర్ టు డోర్ డెలివరీ చేయాల్సింది పోయి ఇలా గ్యాస్ గౌడౌన్ వద్ద సరఫరా చేయడం ఏంటని వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో స్కౌట్ విద్యార్థులు..

### ప్లాస్టిక్ ముప్పుపై స్కౌట్ విద్యార్థుల అవగాహన ర్యాలి

### ప్లాస్టిక్ రహిత సమాజం కోసం స్కౌట్ విద్యార్థుల ముందడుగు




**నంద్యాల ప్రతినిధి మార్చి 22 (నంది పత్రిక):-** సింగిల్ యూజ్ ప్లాస్టిక్ మనకు సౌకర్యంగా కనిపించినా, అది మన ఆరోగ్యం, ప్రకృతి, భవిష్యత్ తరాలను నాశనం చేస్తుందని స్కౌట్ మాష్టర్ డా.నీలం వెంకటేశ్వర్లు అన్నారు.గోస్పాడు ఏపీ మోడల్ స్కూల్ లోని భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ట్రూప్ జూలేపల్లెలో ఆదివారం ఎకో సండేలో భాగంగా ప్లాస్టిక్ ఫ్రీ అవగాహన కార్యక్రమాన్ని స్కౌట్ మాష్టర్ డా.నీలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథి, ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయిత దోనెపూడి నరేష్ బాబు మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం లక్ష్యంగా ఎపి మోడల్ స్కూల్ స్కౌట్ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు ముందడుగు వేయటం అభినందనీయమన్నారు.పాఠశాల ఎకో క్లబ్ ప్రెసిడెంట్ ద్రాక్షాయిని గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. స్కౌట్ విద్యార్థి మణికౌశిక్ ప్లాస్టిక్ వ్యర్థాలతో తయారుచేసిన ఎకో బ్రిక్స్ ను వినియోగించుకునే విధానాన్ని వివరించి ప్రజల్లో చైతన్యం కలిగించారు.విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి గ్రామప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,ప్లాస్టిక్ రహిత గ్రామంగా జూలేపల్లెను తీర్చిదిద్దడానికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు మంజుల రాముడు,గురునాగ మద్దిలేటి,రమాదేవి స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు సుకుమార్ ,గేయానంద్ ,హర్షియ,అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి ఎస్. సావిత్రి



**కర్నూలు నంది పత్రిక.....** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎస్. సావిత్రి (అడ్వకేట్) ఈరోజు (ఆదివారం) ఉదయం 11:00 గంటలకు స్థానిక గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను సందర్శించారు.ఈ పర్యటనలో భాగంగా ఆమె ఆసుపత్రిలోని పలు వార్డులను స్వయంగా తనిఖీ చేసి, రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు, మందుల లభ్యత మరియు ఆసుపత్రిలోని వసతులపై ఆమె ప్రత్యేక దృష్టి సారించారు.ముఖ్యంగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఆమె నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎంతవరకు చేరుతున్నాయనే అంశాన్ని ఆమె అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేషన్ నుండి డా కిరణ్ కుమార్ మరియు నర్సింగ్ సూపరిండెంట్లు సావిత్రి భాయి , గౌరీ తో పాటు హెచ్ డి ఎస్ మెంబర్ సాయి ప్రదీప్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సహకారాలతో ప్రభుత్వ బడికి కార్పోరేట్ హంగులు.




**కేసముద్రం, మార్చి 22(నంది పత్రిక):** ఇంటికన్నె గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు డొనేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలకు కార్పోరేట్ కు ధీటుగా రంగులద్దారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులకు తొలిమెట్టుగా ఉండే పాఠశాలలే కార్పొరేట్ స్కూల్ దిశగా ఉండాలని, వారి ఆకాంక్షగా సంకల్పంతో ఈ కార్యచరణ పెట్టుకుని ఎక్కడ కూడా డబ్బులకు వెనకాడకుండా సర్కార్ బడి రూపు రేఖలు మార్చే దిశగా తయారు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఇంటికన్నె గ్రామంలోని ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని ఆకాంక్షించారు. ఇంటికన్నె గ్రామ ప్రజలు, పెద్దలు, నాయకులు దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకోవాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా దీనికి సహకరించిన ప్రతి ఒక్క పూర్వ విద్యార్థులకు ఇంటికన్నె గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు, నాయకులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## అమెరికా ఆంక్షల ఫలితం... మరోసారి అంధకారంలోకి క్యూబా

కరేబియన్ దేశం క్యూబా మరోసారి అంధకారంలోకి జారుకుంది. దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరా చేసే జాతీయ గ్రిడ్ (నేషనల్ ఎలక్ట్రిక్ పవర్ సిస్టమ్) శనివారం సాయంత్రం పూర్తిగా కుప్పకూలింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6:32 గంటలకు ఈ వైఫల్యం సంభవించడంతో, దాదాపు కోటి మందికి పైగా ప్రజలు చీకట్లోనే గడపాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ వారంలో ఇలా జరగడం ఇది రెండోసారి కాగా, ఈ నెలలో ఇది మూడో అతిపెద్ద బ్లాక్అవుట్ కావడం అక్కడి సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతోంది. ఈ ఘటనపై క్యూబా ప్రభుత్వ విద్యుత్ సంస్థ యూనియన్ ఎలక్ట్రికా సోషల్ మీడియా ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. జాతీయ గ్రిడ్ పూర్తిగా డిస్కనెక్ట్ అయిందని, పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపింది. కమాగ్వే ప్రావిన్స్‌లోని న్యూవిటాస్ థర్మోఎలక్ట్రిక్ ప్లాంట్‌లో జనరేటింగ్ యూనిట్ ఒకటి ఊహించని విధంగా విఫలమవడమే ఈ వైఫల్యానికి కారణమని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. ఈ నెల 4న, 16న కూడా ఇలాంటి వైఫల్యాలే దేశాన్ని గంటల తరబడి చీకట్లో ఉంచాయి.

## మార్చి 23న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక** మార్చి 23 సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ( పీజీ ఆర్ ఎస్)“ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను వీవవనిశీఘఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న కాటసాని జయమ్మ



**బనగానపల్లె మార్చి 22నందిపత్రిక** నందవరం చౌడేశ్వరి దేవి అమ్మవారిని ఆదివారం మాజీ ఎమ్మెల్యే సతీమణి కాటసాని జయమ్మ దర్శించుకొని అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరిపించారు. ఆలయ అర్చకులు జయమ్మ కుటుంబ సభ్యుల పేర అమ్మవారికి పూజా కార్యక్రమాలు జరిపించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# గిరిజన సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు పి వెంకటప్ప

**కడప బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక** గిరిజనుల సంక్షేమం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తామని రాష్ట్ర ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప స్పష్టం చేశారు చేశారు. ఆదివారం కడప బాలాజీ నగర్ లోని యూటీఎఫ్ భవన్లో గిరిజన అభివృద్ధి సంఘం ఆత్మీయ సదస్సు సంఘం గౌరవ సలహాదారు కేంద్రీ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యులు వెంకటప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప గారు మాట్లాడుతూ గిరిజన కుటుంబాలకు పెన్షన్లు, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, ఇంటి స్థలాలు నివాస గృహాలు లేనివారికి ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గిరిజన విద్యార్థుల కోసం గిరిజన గురుకుల పాఠశాలలు, విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఎక్కడ అన్యాయం జరిగిన ఏపీ ఎస్టి కమిషన్ అండగా ఉంటుందన్నారు. గిరిజనలు సమాజంలో గౌరవంగా హుందాగా రాజకీయంగా ఎదగాలని కోరుతూ మైదాన ప్రాంతాలలో గిరిజనుల కోసం అటవీ హక్కు చట్టం ద్వారా ఆర్ ఓ ఆర్ పట్టాలు మరియు పందుల పెంపకం కోసం సబ్సిడీ లోన్లు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాల కోసం రాష్ట్ర



గిరిజన సంక్షేమ శాఖ కట్టుబడి ఉందన్నారు. కడప జిల్లాలో ఉన్న ప్రతి గిరిజనుడి సమస్యను పరిష్కరిస్తానని కోరుతూ గిరిజనుల సమస్య పట్ల వారి అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఈ రాష్ట్ర సలహాదారు కేంద్రి సుధాకర్ మాట్లాడుతూ ఎస్టీలకు సంబంధించిన అసైన్డ్ భూములు కబ్జాలకు గురవుతున్నాయని జిల్లాలో అడవుల నుంచి వెదురు బొంగులు తీసుకొచ్చేటప్పుడు ఫారెస్ట్ అధికారులు చాలా ఇబ్బంది పెడుతున్నారని మరియు, పందుల పెంపకం దారులకు సరైన మౌలిక వసతులు కల్పించాలని భూములు బోర్లు త్రాగునీరు ఇతరత్రా మౌలిక వసతుల సదుపాయాలు కల్పించాలని కోరారు. జిల్లాలు ప్రధానంగా ఎస్టీ ఎరుకుల కులస్తులు చాలా వెనుకబడి ఉన్నారని వారికి విద్య వైద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ నుంచి సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని వారు కోరారు. కడప తారకరామ నగర్ లో రాములు గుడి అభివృద్ధి చేయాలని, అంగన్వాడి కేంద్రం కావాలని సీకే దిన్నె మండలంలోని గిరిజనులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని వినతి పత్రాలను అందించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు శ్రావణ్ కుమార్, శ్రీనివాసులు,, హరి, తదితర నాయకులు పాల్గొన్నారు

## స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రులు కొలుసు పార్థసారథి , ఎస్ సవిత



**నూజివీడు/ఏలూరు బ్యూరో చీఫ్, మార్చి , 22: నంది పత్రిక** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల ప్రజల ఆర్థిక, సామజిక, రాజకీయ సాధికారత కోసం 'బిసి రక్షణ చట్టం ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం ,చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత చెప్పారు. స్థానిక ఆర్ ఆర్ పేటలో ఏర్పాటుచేసిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆదివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి మంత్రి సవిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలోని 139 బీసీ కులాలకు చెందిన ప్రజల హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించడం మరియు వారికి మనోస్థైర్యాన్ని పెంపొందించడం 'బిసి రక్షణ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వెనుకబడిన తరగతుల ప్రజలు విద్యా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధికి ఆనాడు ఎన్ .టి.రామారావు కృషిచేస్తే , ఈరోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. సూపర్ సిక్స్ కార్యక్రమం, ఎంఎస్ఎంఈ ఏర్పాట్లలో బిసి లకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. మంత్రి మండలిలో 8 మంది బిసి లకు మంత్రి పదవులు అందించి, చట్టసభలలో కూడా బిసిలకు అధిక ప్రాతినిధ్యం కల్పించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. వడ్డే ఓబన్న ఆంగ్లేయుల దాస్య శృంఖాల నుంచి భరతమాతను రక్షించడానికి ఓబన్న జరిపిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. మొట్టమొదటి సిపాయిల తిరుగుబాటుకు (1857) ముందే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న పోరాటం జరిపారని,. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి వెన్నెముకగా నిలిచి గొరిల్లా యుద్ధం చేశారన్నారు. . ఈ పోరాటంలో ఆయన 39వ ఏట అమరు దయ్యారని,. వడ్డే ఓబన్న సాగించిన అలుపెరుగని పోరాటం బ్రిటిష్ పాలకుల్లో వణుకు పుట్టించిందని, . ఓబన్న సేవలను కొనియాడుతూ, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందజేయడానికి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఏటా ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహిస్తూ వస్తోందన్నారు. వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ఓబన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రకటించి కూటమి ప్రభుత్వం బి, సి, ల గౌరవాన్ని పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మరియు గౌతు లచ్చన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రభుత్వం ప్రకటించి బి, సి, ల ఆత్మ గౌరవాన్ని పెంచారన్నారు.2024-19 లో కార్పొరేషన్లు ప్రవేశపెట్టి బి, సి, లకు వివిధ రకాల ఛైర్మన్ పదవులు ఇచ్చి గౌరవించి బి, సి, లను అక్కున చేర్చుకుంది తెలుగుదేశం పార్టీ అని గుర్తుచేశారు. ఓబన్న జన్మదినాన్ని, గౌతు లచ్చన్న జన్మదినాన్ని అధికారికంగా ప్రకటించి బి, సి, ల ఆత్మ గౌరవాన్ని పెంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తను తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. . రానున్న మూడు సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే రూ.10,000 నుండి రూ.20 వేలు పెంచిన కూటమి ప్రభుత్వమని, గౌడ కులస్తులకు బార్ షాపులో పది శాతం రిజర్వేషన్ కేటాయించిన కూటమి ప్రభుత్వము అని గుర్తు చేశారు. నాయి బ్రాహ్మణ సోదరుల షాపులకు 200 యూనిట్స్ విద్యుత్ రాయితీ చేనేత కార్మికులకు విద్యుత్ రాయితీ, ఇచ్చినా ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. మరియు దీపం పథకం, రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలను ఆర్థికంగా సామాజికంగా ఆదుకుంటూ అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు, డైరెక్టర్లు జరిపిటి మహాలక్ష్మి, తమ్మిశెట్టి రమాదేవి, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ తన్నీరు శ్రీనివాసరావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ గురుమూర్తి, నూజివీడు పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ సిహెచ్. దుర్గ ప్రసాద్, సర్పంచ్ జి.సీతమ్మ, దేవళ్ళ మురళి, రమేష్ రెడ్డి, ప్రభృతులు పాల్గొన్నారు.



## నాల్గవ రోజు చౌడేశ్వరి అమ్మవారికి విశేష పూజలు

**బనగానపల్లె మార్చి 22 నంది పత్రిక** నందవరం చౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఆదివారం ఉదయం నుండి అర్చకులు అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చన పసుపు కుంకుమ పట్టు వస్త్రములు అలంకరణ చేశారు. రాత్రి 8 గంటలకు అభయ హస్త సేవాసమితి ధర్మవరం వారిచే అన్నమయ్య సంకీర్తన కార్యక్రమం జరుపబడినది. రాత్రి 12 గంటల నుండి భాస్కరయ్య ఆచారిచే అమ్మవారికి దిష్టి చుక్క పెట్టుట కార్యక్రమం మొదలవుతుందని అనంతరం అమ్మవారి జ్యోతులు లేస్తాయని ఆలయ అర్చకులు తెలిపారు. వైభవంగ అమ్మవారి రాయబార మహోత్సవము శనివారం అమ్మవారి రాయబార మహోత్సవ కార్యక్రమం వైభవముగా జరిగింది.



# అభివృద్ధిలో వెనకడుగు లేదు..

# చేసింది చెప్పుకోవడంలోనే వెనుకంజ





## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎంపీ పార్థసారథి వ్యాఖ్య

## ముత్తవకుంట్లలో పండుగ వాతావరణంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ ప్రారంభం

## మొత్తం 4.10కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం

## సీసీ రోడ్ల నిర్మాణంలో రాష్ట్రంలోనే రాప్తాడు టాప్ అన్న ఎంపీ పార్థసారథి

## చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక** గత 20నెలల్లో అభివృద్ధి చేయడంలో ఎక్కడా వెనకడుగు వేయలేదని.. కానీ చేసింది చెప్పడంలో పార్టీ శ్రేణులు వెనుకబడ్డారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, హిందూపురం ఎంపీ పార్థసారథి అన్నారు. కనగానపల్లి మండలం ముత్తవకుంట్ల గ్రామంలో 3.30కోట్లతో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్, 80లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే, ఎంపీకి గ్రామస్థులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముత్తవకుంట్ల, తల్లిమడుగుల, బాలేపాళ్యం, నెమలివరం గ్రామాలకు సంబంధించి 3.30 కోట్లతో నిర్మించిన 33/11కే.వి. విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. అనంతరం 5080లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించారు. స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ పార్టీ నాయకులు ఎంపీ పార్థసారథిని కలిసి పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు కోటి రూపాయలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ సబ్ స్టేషన్ రావడంతో ఈ ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపినట్టైందన్నారు. తిరుపతిలో పని చేస్తున్న విద్యుత్ శాఖ అధికారి సంపత్ కుమార్ సహకారంతో మన ప్రాంతానికి కావాల్సిన ట్రాన్స్ ఫార్మర్లు, సబ్ స్టేషన్లు తీసుకొస్తున్నామన్నారు. గత వైసీపీ పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని.. ఒక అవగాహన రాహిత్యం ఉన్న వ్యక్తి పాలన సాగిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు చూశారన్నారు. రాష్ట్రం ఆర్థికంగా 20ఏళ్లు వెనక్కు వెళ్లిపోయిందన్నారు. పోలవరం పూర్తికాక సాగునీటి సమస్యలు ఏర్పడ్డాయన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గాడిలో పెట్టారన్నారు. ఓ వైపు పోలవరం పూర్తి చేస్తూ ఇంకోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని అమలు చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి ఇటు మడకశిర, కుప్పం వరకు నీరు తీసుకెళ్లడం, హిందూపురంకు వెళ్లే కాలువ వెడల్పు, పేరూరు ప్రాజెక్టుకు నీరందించే కాల్వల నిర్మాణం వేగంగా సాగుతున్నాయన్నారు. పేరూరు ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతులకు 100కోట్లు విడుదల చేస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం జరుగిందన్నారు. ఎంపీ నిధులు కూడా రాప్తాడుకు ఎక్కువగా ఇస్తున్నట్టు చెప్పారు. ఆరోజు అనేక కష్టాలు, పోరాటాలు చేసి అధికారంలోకి వచ్చి ఇంత అభివృద్ధి చేస్తుంటే.. దీనిని చెప్పుకోవడంలో మాత్రం వెనుకపడ్డారన్నారు. స్త్రీ శక్తి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవా, ఉద్యోగాల కల్పన వంటివి ఇన్ని జరుగుతున్నా.. చెప్పుకోవడంలో విఫలమవుతున్నామన్నారు. నాయకులు కూడా దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లడం లేదన్నారు. తాను అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి కరుడుగట్టిన తీవ్రవాదిలా ఉంటానని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఈ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు ద్వారా ప్రజలకు, రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందిస్తున్నామన్నారు. నా గెలుపులో కీలకంగా ఉన్న ముత్తవకుంట్ల పంచాయతీ అంటే ఎంతో ఇష్టమని.. ఇక్కడ ఒకే రోజు సుమారు నాలుగు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు



ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ మండలంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ తో పాటు సుమారు 20కోట్లతో సి.సి. మరియు బి.టి. రోడ్లు నిర్మించామన్నారు. సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ నిర్మాణంతో ఈ ప్రాంతంలో శాశ్వతంగా సాగు, తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించబోతున్నట్టు చెప్పారు. భానుకోట, వేపకుంట, మద్దలచెరువు, కేఎన్ పాళ్యం, శివపురం, శివపురం కొట్టాల గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్, చంద్రాచర్ల, దాదులూరు, కుర్లపల్లి, ఎగువతండా, దిగువ తండా లకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని రైతులు కోరారన్నారు. పై రెండు ప్రాంతాలతోపాటు న్యామద్దల, మన్నీల, ఆలమూరు, సోమలదొడ్డి, బండమీదపల్లి గ్రామాలలో సబ్ స్టేషన్స్ నిర్మించాలని ప్రతిపాదనలు పంపామని.. వాటితో పాటు ట్రాన్స్ ఫార్మర్లు కూడా మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఇటు శ్రీ సత్యసాయి జిల్లాలోని మూడు మండలాలు, అనంతపురం జిల్లాలోని మూడు మండలాల్లో ఎప్పుడూ లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మాణం, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 20నెలల్లో అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. తాజాగా ఉగాది సందర్భంగా మంత్రి నారా లోకేష్ 10వేల ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేశారన్నారు. త్వరలోనే 10లక్షల వరకు రాష్ట్రంలో కొత్త పింఛన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇంత చేస్తుంటే వీటి గురించి ప్రజలకు చెప్పడంలో కొంత నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొన్ని చోట్ల దీనిపై బలంగా ప్రచారం చేస్తున్నా.. కొందరు నాయకులు వెనుకబడ్డారన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడటం లేదని.. చేసింది చెప్పడంలోనే మీరు వెనుకబడుతున్నారని ఈ విషయంలో మార్పు రావాలని ఎమ్మెల్యే సునీత సూచించారు...

# మిట్టల్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలి....



## కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...

**కొత్తపేటబ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పెందుర్తి నియోజకవర్గంలో జరిగిన జనసమీకరణ సమావేశములో పరిశీలకునిగా ఆయన పాల్గొని ప్రసంగించారు.ఈనెల 23 అనకాపల్లి జిల్లా నక్కపల్లి లో రూ.1లక్ష 14 వేల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఆర్శలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా (ఆవీఎస్ఎ ) ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.మిట్టల్ సంస్థ ఏర్పాటు రాష్ట్ర ప్రజలకు గొప్ప వరమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ,పలువురు కేంద్ర మంత్రులు ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నారని ఆయన అన్నారు.ఈ కంపెనీ ద్వారా ప్రత్యక్షంగా 55 వేల మందికి,పరోక్షంగా లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ సభకు జనసమీకరణ పరిశీలకునిగా కార్యక్రమంలో పాల్గొని విలువైన సూచనలు అందించినందుకు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్,పెందుర్తి తెదేపా ఇంచార్జి గ్రంధి బాబ్జిలు ఎమ్మెల్యే బండారును అభినందనలు తెలియజేశారు.



# పదవి ముగిసిన మున్సిపల్ కౌన్సిలర్లకు ఆత్మీయ సన్మానం





## మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి22, నంది పత్రిక** ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ల ఐదేళ్ల పదవీకాలం మార్చి 17తో విజయవంతంగా ముగిసింది. వారి సేవలను గుర్తిస్తూ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి,(నాని) ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి మాట్లాడుతూ రెండేళ్ల క్రితం రాష్ట్రంలో ప్రభుత్వం మారినా, ఎన్నో ఒత్తిళ్లు ఎదురైనా ఆళ్లగడ్డలో ఏ ఒక్క కౌన్సిలర్ కూడా పార్టీ మారలేదనీ, వైఎస్సార్సీపీ వెంటే ధైర్యంగా నిలబడటం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇతర ప్రాంతాల్లో స్వలాభం కోసం కౌన్సిలర్లు పార్టీలు మారి, ఏకంగా మున్సిపల్ చైర్మన్లనే మార్చేసిన సంఘటనలను ఆయన గుర్తుచేశారు. ఆళ్లగడ్డలో మాత్రం నాయకులు వైఎస్సార్సీపీ ని నమ్ముకుని పార్టీకి అండగా నిలబడి పదవీకాలాన్ని పూర్తి చేయడం గర్వకారణమన్నారు గత ఐదేళ్ల కాలంలో కౌన్సిలర్లు చేసిన అద్భుతమైన కృషికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో, రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కూడా శ్రేణులంతా సమరశంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పదవి ముగిసిన కౌన్సిలర్లను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, విజయా మిల్క్ డైరీ చైర్మన్ ఎస్ వి జగన్ మోహన్ రెడ్డి, డైరెక్టర్ గంగుల విజయసింహా రెడ్డి, ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కూలూరు నరసింహ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, మాజీ పుట్టాలమ్మ క్షేత్ర చైర్మన్ అంబటి మహేశ్వర్ రెడ్డి, ఆడ ఆళ్లగడ్డ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదం మరియమ్మ చెన్నయ్య, వైఎస్సార్సీపీ మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కొండపేటలో మురికి కాలువలు కంపు కొడుతున్నాయి

## అండర్ డ్రైనేజి వేస్తామన్న డీ ఇ మాట ఒట్టిదే

## బిజెపి గిరిజన సమాఖ్య నాయకుడు



**బనగానపల్లె మార్చి 22నందిపత్రిక** బనగానపల్లి కొండపేటలోని ఎరుకలపేట నుండి మౌలాలి స్వామి దర్గా వెళ్లే దారిలో ఉన్న మురికి కాలువలు కంపు కొడుతూ పిల్లలను వ్యాధులకు గురిచేస్తున్నా అధికారులకు పట్టడంలేదని బనగానపల్లె బిజెపి గిరిజన సమాఖ్య నాయకుడు కాలింగిరి రాముడు అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ కొండపేట ఎరుకల కాలనిలో అండర్ డ్రైనేజ్ కాలువను వేయడం జరిగింది. ఆర్ అండ్ బి రోడ్డు నుండి చక్రవర్తి ఫంక్షన్ల వరకు రెండో సైడ్ ఉన్న మురికి కాలువ ను అండర్ డ్రైనేజ్ కాలువగా చేస్తామని డీ ఇ నాగ శ్రీనివాసులు అన్నారు. అది జరగలేదు. ఈ మురికి కాలువ అండర్ డ్రైనేజ్ కాలువగా చేయాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. ఈ మురికి కాలువ ఓపెన్ గా ఉండడం వల్ల ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్స్, పశువుల గ్రాసు వేయటం జరుగుతుంది. ఈ కాలువలో చెత్తాచెదారం చేరటంతో మురికి నీరు పోవడం తో దోమలు, క్రిమి, కీటకాలు చేరుతున్నాయి. ఈ క్రిమికిటకాలు వీధిలో ఉన్న పిల్లలకు, పెద్దలకు కొట్టడం వల్ల మలేరియా, టైఫాయిడ్ విషవ్యాధులకు, గురవుతున్నారు . కావున ఈ మురికి కాలువను కూడా అండర్ డ్రైనేజ్ కాలువగా చేయాలని వీధి ప్రజలు, బిజెపి గిరిజన సమాఖ్య నాయకుడు కాలింగిరి రాముడు కోరుచున్నారు.

# సంగమేశ్వరంలో పారిశుధ్య పనులు





**కొత్తపల్లి - నంది పత్రిక :** శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం తగ్గడంతో మండలంలోని సప్తనదీ సంగమ తీరంలో వెలసిన సంగమేశ్వరాలయం ఆదివారం పూర్తిస్థాయిలో జలాధివాసం వీడింది. దీంతో ఆలయపురోహితుడు తెలకపల్లి రఘురామశర్మ ఆధ్వర్యంలో ఆలయ పారిశుధ్య పనులు మొదలు పెట్టారు. ఆలయంలోని బురద నీటిని బయటి పంపడం, ట్రాక్టర్ మోటర్ల ద్వారా ఆలయ ప్రాంగణం. ఆవరణలోని వరద బురదను నీళ్ళుకొట్టి శుభ్రం చేయించారు. అదేవిధంగా ట్రాక్టర్ డోజర్తో బురదను తొలగించే ప్రక్రియ చేపట్టారు. గర్భాలంయలో బురద తొలగించి పూర్తిస్థాయిలో సంగమేశ్వరుడిని భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేస్తామని పురోహితుడు తెలిపారు



# రమణీయం... రథోత్సవ





## -దుద్యాల గ్రామంలో వైభవంగా వేణుగోపాల స్వామి, మల్లేశ్వర స్వామివార్ల రథోత్సవ కార్యక్రమం

## -వందలాదిగా పాల్గొన్న భక్తులు, గ్రామప్రజలు

**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని దుద్యాల గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీసమేత వేణుగోపాల స్వామి. శ్రీ పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వార్ల రథోత్సవన్నీ ఆదివారం ఈఓ కార్తీక్, ఉత్సవకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ పురోహితులు బాలసుబ్రమణ్యం, గ్రామపెద్దలు సమక్షంలో నిర్వహించారు ఈ రథోత్సవంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని రథోత్సవ ప్రారంభించారు ఈ రథోత్సవ అంగరంగ వైభవంగా, రమణీయంగా కన్నులపండుగా సాగింది. ముందుగా దేవతామూర్తుల విగ్రహాలను రథవాహనంపై వేయించింపజేసి గ్రామ నలుమూలల ఊరేగింపు చేశారు. గ్రామపెద్దలు. భక్తులు రథాన్ని పూలమాలలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఉత్సవమూర్తుల విగ్రహాలను రథవాహనంలో వేయించింపచేసి, ఆలయపురోహితులు శాస్రోతంగ పూజలుచేస్తుండగా రథోత్సవ కార్యక్రమం సంప్రదాయానుసారంగా కొనసాగింది. ఉత్సవమూర్తులు వేయించేసిన రథవాహనం హిందూ సాంప్రదాయానుసారం బలి అర్పించిన ఆనంతరం రథోత్సవం ముందుకు సాగింది. మేళతాళాలు, జాబజంత్రిలు మంగళవాయిద్యాల నడుమ, యువకులు ఖాణానంచాపేలుస్తూ గ్రామంలోని పురవీదుల వెంట ఊరేగింపుగా రథోత్సవకార్యక్రమం వైభవోపేతంగా సాగింది. రథాన్ని భక్తులు. గ్రామస్తులు లాగుచుండగా ఇళ్లనుంచి మహిళలు కాయా కర్పూరం తెచ్చి ఉత్సవమూర్తుల విగ్రహాలకు సమర్పించి భక్తిశ్రద్దలతో పూజించుకున్నారు. రథం ముందు నందివాహనంపై దేవాత మూర్తుల విగ్రహాలను ఊరేగింపు వెళ్తుండుగా రదోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. రథోత్సవాన్ని తిలకించేందుకు మండలంలోని వివిధ గ్రామాలు, వివిధప్రాంతాలనుండి భక్తులు. ప్రజలు వందరాదిగా తరలవచ్చి ఆనంద పరవశులయ్యారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ ఆ పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తును ఉండారు





# గొరుమాను కొండ గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రి బుగ్గన తనయుడు అర్జున్ రెడ్డి

**బేతంచెర్ల మార్చి 22 ( నంది పత్రిక).** బేతంచెర్ల మండల పరిధిలోని గోరుమానుకొండ గ్రామంలో పర్యటించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ రెడ్డి ముందుగా గొరుమానుకొండ గ్రామ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు బుగ్గన అర్జున్ రెడ్డికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామానికి చెందిన గాజుల శ్రీనివాసులు నిర్వహించిన గ్రామ దేవత సుంకులమ్మ దేవర కార్యక్రమానికి హాజరయ్యారు. అలాగే గ్రామంలోని వైఎస్ఆర్సిపి నాయకులు వారి ఇండ్ల దగ్గరికి వెళ్లి,అందరిని ఆప్యాయంగా పలకరించారు. ధైర్యంగా ఉండాలని, ఏమైనా సమస్యలు వస్తే, తమ దృష్టికి తీసుకురావాలని అర్జున్ రెడ్డి వారికి తెలిపారు . బుగ్గన అర్జున్ రెడ్డి వెంట బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, మండల వైసీపీ సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, కొత్తపల్లె ఎంపీటీసీ కె.మునీశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ పిట్టల జాకీర్ హుస్సేన్, సొసైటీ మాజీ చైర్మన్ రుద్రవరం నారాయణ, సీతారామాపురం గ్రామ సర్పంచులు చిట్టే వేణుగోపాల్ రెడ్డి, గూటు పల్లె గ్రామ సర్పంచ్ శ్రీరాములు, జయప్రకాష్ రెడ్డి, వైస్ ఎంపీపీ రంగస్వామి, పబ్లిసిటీ వింగ్ వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, మండల ప్రధాన కార్యదర్శి చిన్నఎద్దులన్న, వైసిపి నాయకులు ఖాజా,గూని నాగేశ్వరరావు, సురేంద్ర నాయుడు, కేశవ నాయుడు, గొరుమానుకొండ నాయకులు తిరుపాలు, గోవిందు, భూపాల్, ఎస్ వెంకటేశ్వర్లు, సుంకన్న, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# ఆహారంలో పీచు పదార్థం ఎక్కువైనా ప్రమాదమేనట!

ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉండే ఆహారం పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని చాలామంది భావిస్తారు. అయితే, ఈ నమ్మకం పూర్తిగా నిజం కాదని, అతిగా ఫైబర్ తీసుకోవడం వల్ల ప్రయోజనాలకు బదులుగా హాని జరగవచ్చని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా, తగినంత నీరు తాగకుండా ఫైబర్ మోతాదు పెంచితే జీర్ణ సమస్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. సాధారణంగా రోజుకు 25 నుంచి 40 గ్రాముల వరకు ఫైబర్ తీసుకోవడం వల్ల మలబద్ధకం తగ్గడం, రక్తంలో చక్కెర నియంత్రణలో ఉండటం వంటి ప్రయోజనాలు ఉంటాయి. కానీ, రోజుకు 40-50 గ్రాముల కంటే ఎక్కువ ఫైబర్ తీసుకున్నప్పుడు సమస్యలు మొదలవుతాయి. ఫైబర్ నీటిని పీల్చుకుంటుంది. శరీరంలో నీటి శాతం తక్కువగా ఉన్నప్పుడు, అది మలాన్ని గట్టిగా మార్చి మలబద్ధకాన్ని మరింత తీవ్రతరం చేస్తుంది. దీనివల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపునొప్పి వంటి ఇబ్బందులు ఎదురవుతాయి.

అంతేకాకుండా, అధిక ఫైబర్ వల్ల జింక్, ఐరన్ వంటి ముఖ్యమైన ఖనిజాలను శరీరం గ్రహించే సామర్థ్యం కూడా తగ్గే ప్రమాదం ఉంది. అందుకే, ఆహారంలో ఫైబర్ మోతాదును ఒక్కసారిగా కాకుండా క్రమంగా పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫైబర్ తీసుకునేవారు రోజుకు కనీసం 2-3 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. అప్పుడే ఫైబర్ తన పనిని సరిగ్గా నిర్వర్తించి, మలవిసర్జన సాఫీగా జరిగేలా చేస్తుంది. మొత్తంమీద, ఫైబర్ ఆరోగ్యానికి అవసరమే అయినా, 'ఎక్కువ తీసుకుంటే ఎక్కువ మంచిది' అనే ఆలోచన సరైంది కాదని స్పష్టమవుతోంది.

# సిమెంట్ పరిశ్రమల్లో స్థానిక యువతకు 75% ఉద్యోగాలు ఇవ్వాలి

### సి ఐ టి యు డిమాండ్
### డి ఎం ఎఫ్ నిధులు మైనింగ్ భూములు ఇచ్చిన గ్రామాల అభివృద్ధికి వాడాలి
### లేదంటే పోరాటాలు తప్పవు
### కొలిమిగుండ్ల లో సి ఐ టి యు పాదయాత్ర

**కోయిలకుంట్లమార్చి 22నందిపత్రిక** బనగానపల్లె నియోజకవర్గంలోని సిమెంట్ ఫ్యాక్టరీలు 75 శాతం ఉద్యోగాలు స్థానిక నిరుద్యోగ యువతకు ఇవ్వాలని, ఇక్కడి ఖనిజాన్ని వాడుకున్నందుకు ఫ్యాక్టరీలు మైనింగ్ శాఖకు చెల్లిస్తున్న డి ఎం ఎఫ్( జిల్లా మైనింగ్ ఫండ్)ను మీ సిమెంట్ ఫ్యాక్టరీలకు మైనింగ్ భూములిచ్చిన గ్రామాల అభివృద్ధి కి వాడాలని లేని పక్షంలో ఉద్యమాలు తప్పవని సి ఐ టి యు నాయకులు అన్నారు. ఆదివారం సి ఐ టి యు నాయకులు సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని సిమెంట్ పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన రైతులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికీ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కాంట్రాక్టు మూలముగా పనిచేస్తున్న కొలిమిగుండ్ల మండలంలోని కొలిమిగుండ్ల, నాయినిపల్లె , పెట్నీకోట,గోరుమాన్ పల్లె,తుమ్మలపెంట, అంకిరెడ్డి పల్లె, కలవటాల నందిపాడు గ్రామాలలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర సీఐటీయూ జిల్లా నాయకులు సుధాకర్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు సిఐటియు నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి యేసురత్నం, ఏ నాగరాజు, కడప జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, వీరితో పాటు నంద్యాల జిల్లా నాయకులు ఎల్లయ్య,లక్ష్మణ్, బాల వెంకట్, వెంకటలింగం,శివరాం,సుబ్బయ్య, రామ్ నాయక్,తిరుపతయ్య, నాగమణి, దావీదు, రేణుకదేవీ, పద్మావతీ, సుబ్బారాయుడు, పుల్లారెడ్డి, రామ్మోహన్, రామసుబ్బయ్య పాల్గొన్నారు. పాదయాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగ రావు మాట్లాడుతూ భారత దేశంలోని భారీ పరిశ్రమలో సిమెంట్ పరిశ్రమ చాలా ముఖ్యమైంది. అన్ని రకాల నిర్మాణాలకు సిమెంట్ కీలకం. సిమెంట్ రంగంలో ముడిసరుకు చౌకగా లభిస్తుంది.




సిమెంట్ ఉత్పత్తిలో సాంకేతికంగా చాలా మార్పులు వచ్చాయి. గతం కంటే అనేకరెట్లు సిమెంట్ ఉత్పత్తి పెరిగింది. లాభాలు బాగా వస్తున్నాయి. కాబట్టే బడా పెట్టుబడిదారులందరూ ఈ సిమెంట్ రంగంలో ఉన్నారు. గత సంవత్సరం బిర్లా ఆదాయం రూ.4885 కోట్లు, ఇండియా సిమెంట్ రూ.4730 కోట్లు, అల్ట్రా సిమెంట్స్ రూ. 51275 కోట్లు, జెకె సిమెంట్స్ రూ.7821 కోట్లు, రామ్కోకు రూ.6010 కోట్లు, శ్రీ సిమెంట్స్ రూ.14843 కోట్లు వగైరా ఆదాయాలు గడించారు.ఆంధ్రప్రదేశ్ లో కృష్ణానది రెండు వైపులా ఆంధ్రా, తెలంగాణాలో సిమెంట్ పరిశ్రమ భారీగా విస్తరించింది. కానీ సిమెంట్ పరిశ్రమలో పనిచేసే కార్మికుల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. జూన్ 2023లో సిమెంట్ యాజమాన్యాలు, కార్మిక సంఘాల మధ్య 3 సంవత్సరాల వేతన ఒప్పందం ఢిల్లీలో జరిగింది.పర్మినెంట్ కార్మికులకు ఇ గ్రేడ్లో నెలకు రూ. 5870 అదనంగా పెరిగింది. మొదటి రెండు సంవత్సరాలలో ఆఖరి గ్రేడ్ పర్మినెంట్ కార్మికులకు 1.4.2022 నుంచి నెలకు రూ.39572/–లు, 1.6.2023 నుంచి నెలకు రూ.41016/– జీతాలు వస్తాయి. ఈ జీతాలు పర్మినెంట్ కార్మికులకు మాత్రమే వర్తిస్తాయని,పర్మినెంట్ కాని కార్మికులందరూ కాంట్రాక్టు కార్మికులే. ఆంధ్రప్రదేశ్లో రాయలసీమలోని కడప, అనంతపురం, నంద్యాల, జగ్గయ్యపేట, పల్నాడు, అనకాపల్లి జిల్లాల్లో సుమారు 40 వేల మంది కార్మికులు ఉన్నారని, వీరికి నెలకు రూ.12వేల నుండి రూ.20 వేల లోపే జీతాలు ఉన్నాయి. స్కిల్డ్ కార్మికులకు కూడా అన్ స్కిల్డ్ జీతాలే ఇస్తున్నారు. శాశ్వత స్వభావం కలిగిన పనులు చేసే వారందరూ పర్మినెంట్ కార్మికులేనని చట్టాలు చెబుతున్నాయి. సిమెంట్ పరిశ్రమ ఉన్నంత కాలం శాశ్వత పనుల్లో కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తుంటారు.చట్టప్రకారం ఈ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చెయ్యాలి. వీరు పర్మినెంట్ కానందువల్ల గొర్రె తోక బెత్తెడు లాగా జీతాలున్నాయి. వీరికి ఏ చట్టాలు అమలు చేయడంలేదు. కాంట్రాక్టు కార్మికులకు కూడా బోనస్ చట్టం ప్రకారం చెల్లించాలి. సిమెంట్ కంపెనీల కోసం భూములు కోల్పోయిన నిర్వాసితులను నట్టేట ముంచారు. నిర్వాసితులైన వారికి నేటికి ఉద్యోగాలు ఇవ్వలేదు. ఎక్కడైనా ఉద్యోగాలు ఇస్తే కాంట్రాక్టు కార్మికులుగానే ఇచ్చారు. ఇది తీవ్ర అన్యాయం.సిమెంట్ కార్మికులను సంఘాలు పెట్టకుండా యాజమాన్యాలు అడ్డుకుంటున్నారు.సంఘాలు పెట్టకుండా యాజమాన్యాలు ఎక్కడైనా సమస్యలు పరిష్కరించారా? సంఘాలు పెట్టడం రాజ్యాంగ హక్కు । కార్మికులంతా ఎక్కడికక్కడ సంఘాలు పెట్టుకుంటే సిఐటియు కార్మికులకు అండగా ఉంటుంది.జీవితాంతం కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసి రిటైరయితే తీవ్రంగా నష్టపోతారు. ఇప్పటికైనా సిమెంట్ కార్మికులంతా మేలుకోవాలని సిఐటియు కోరుతున్నది. శాస్వత పనుల్లో ఉన్న కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నద ని అన్నారు.

## భారతదేశాన్ని ప్రపంచంలో జగద్గురు స్థానంలో నిలపడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం



**పోరుమామిళ్ల మార్చి 22 (నంది పత్రిక ):** భారతదేశాన్ని ప్రపంచంలో జగద్గురు స్థానంలో నిలపడమే ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని ప్రాంత ఘోష్ ప్రముఖ శ్రీసత్యనారాయణ అన్నారు .ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఉగాది ఉత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఆర్ఎస్ఎస్ పథ సంచలన కార్యక్రమాన్ని స్థానిక వెంగమాంబ హై స్కూల్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో స్వయం సేవకులు పెద్ద ఎత్తున పాల్గొని పోరుమామిళ్ల ప్రధాన రహదారి గుండా పద సంచలనం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫణి రావు స్వామి బాల రంగయ్య గురుమూర్తి రామకృష్ణారెడ్డి శివాజీ సాయి చెన్నయ్య రామ లక్ష్మయ్య శ్రీనివాస్ రెడ్డి చెన్న కృష్ణయ్య పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈనెల 23వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు, బ్యూరో చీఫ్ మార్చి, 22: నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (గ్రా+వా) సేవలను సోమవారం 23.3.2026 వ తేదీన మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో మార్చి, 23 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది.దీని ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.

## రానున్న వేసవిలో జిల్లాలోగా ఎక్కడా త్రాగునీటి కొరత లేకుండా అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి







### -జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ
### 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.14. 07 కోట్లతో జిల్లాపరిషత్ బడ్జెట్ ఆమోదం
### జెడ్పి చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం

**ఏలూరు బ్యూరో చీఫ్ మార్చి , 22 : నంది పత్రిక** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటికి ఎటువంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రజాపరిషత్ సమావేశపుహాలులో ఆదివారం జరిగిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశానికి జెడ్పి చైర్ పర్సన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు 557 ఉండగా, వాటిలో 194 ట్యాంకులలో 75 నుండి 95 శాతం వరకు, 280 చెరువులలో 70 నుండి 50 శాతం వరకు నీటిని నింపడం జరిగిందన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో రానున్న వేసవిలో త్రాగునీటిఎద్దటి రాకుండా సంబంధిత శాఖల అధికారులందరూ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని అమలు చేయాలనీ, ప్రజల త్రాగునీటి అవసరాలకు తగినవిధంగా మంచినీటి చెరువులన్నింటిని పూర్తిస్థాయిలో నింపుకోవాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టవలసిన పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. కాలువలకు నీటి విడుదల నిలుపుదల చేసే లోగా మంచినీటి చెరువులను నింపుకునేలా పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీటిపారుదల అడ్డంకిగా ఉన్న తూడు గుర్రపుడెక్కను తొలగించి, శివారు ప్రాంతాలకు సైతం నీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందేలా చర్యలు తీసుకోవాలని, ఖాళీగా డాక్టర్లు, సిబ్బంది పోస్టులు భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మంజూరైన రోడ్ల నిర్మాణ పనులు వెంటనే పూర్తిచేయాలని, జిల్లాలో ప్రజలకు అసౌకర్యం ఉన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలన్నారు. జిల్లాలో నిర్మాణం పూర్తి ఐన రైతు సేవా కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో గృహ వినియోగదారులకు వంట సరఫరాకు ఎటువంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్ ను తప్పనిసరిగా పఠింహాలని అధికారులను ఆదేశించారు. శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని పోలవరం మండలం ప్రగడపల్లిలో రైతు సేవా కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మాణం పూర్తి అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించని కారణంగా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. అదేవిధంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాలలో రైతు సేవా కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్మాణం పూర్తి అయినప్పటికీ విద్యుత్ సౌకర్యం కల్పించని కారణంగా వినియోగంలోకి రాలేదని, వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్టులు, పెడిట్రిషియన్ వైద్యుల పోస్టు ఖాళీగా ఉండడంతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, సదరు పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల ఏలూరు జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో అధిక శాతం అబార్షన్లు జరిగాయని వార్తలు వచ్చాయని, వీటిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులకు వంట గ్యాస్ సరఫరాలో ఎటువంటి కొరతా లేదన్నారు. జిల్లాలో పైపు లైన్ ద్వారా వంట గ్యాస్ సరఫరా కొన్నిసీట్లు 5 వేల వరకు ఉన్నాయని, వాటిని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, సంక్షేమ వసతి గృహాలకు కూడా ఎటువంటి కొరతా లేకుండా వంట గ్యాస్ ను సరఫరా చేస్తున్నామన్నారు. వాణిజ్య అవసరాలకు కూడా 10 నుండి 20 శాతం మేర అదనంగా గ్యాస్ సరఫరా చేస్తున్నట్లు జేసీ తెలియజేసారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిక నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల నుండి గ్రంధాలయ సెస్సు గా 9 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, వాటిని గ్రందాయాలయ సంస్థకు జమచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు ఆచంట జెడ్పిటిసి మాట్లాడుతూ అతి తీవ్రమైన వ్యాధి ఎస్ఎంఏ ని ముందుగానే గుర్తించేందుకు బిడ్డ పుట్టిన రెండునెలలలోగా వైద్య పరీక్షలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం నుండి అనుమతులు మంజూరు కోరాలని విజ్ఞప్తి చేశారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ.14. 07 కోట్లతో జిల్లాపరిషత్ బడ్జెట్ ఆమోదం–జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ 2026–27 ఆర్థిక సంవత్సరానికి 14 కోట్ల 7 లక్షల 80 వేల రూపాయలతో రూపొందించిన బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశం ఆమోదించింది. అదే విధంగా 2025–26 ఆర్థిక సంవత్సరానికిగాను 12 కోట్ల 23 లక్షల 80 వేల కోట్ల రూపాయలతో సవరించిన బడ్జెట్ ను సమావేశం ఆమోదించింది. సమావేశంలో జిల్లాపరిషత్ ఇంచార్జ్ సీఈఓ భీమేశ్వరరావు, పశ్చిమ గోదావరి జిల్లా రెవిన్యూ అధికారి నారాయణరెడ్డి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జెడ్పిటిసి లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.







## తోట లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శ...



**నందిగామ బ్యూరో చీఫ్ మార్చ్ 22 నంది పత్రిక:** ఆదివారం నాడు నందిగామ పట్టణం 18 వ వార్డు రమణ కాలనీ నందు తోట లక్ష్మీనారాయణ పార్థివదేహాన్ని కూటమి నేతలతో కలిసి సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## ఓర్సు రాంబాబు (హెడ్ కానిస్టేబుల్) కుటుంబ సభ్యులకు ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే శ తంగిరాల సౌమ్య పరామర్శ..

**నందిగామ బ్యూరో చీఫ్ మార్చ్ 22 నంది పత్రిక:** నందిగామ పట్టణం రైతుపేట ఓసి క్లబ్ నందు ఆదివారం నాడు ఓర్సు రాంబాబు (హెడ్ కానిస్టేబుల్) పెద్దకర్మ కార్యక్రమమునకు కూటమినేతలతో కలిసి హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన సానుభూతిని తెలియజేశారు.



## ఇరాన్ యుద్ధానికి ఉత్తమ ఔషధం అదే: డబ్ల్యూహెచ్ఓ చీఫ్

మధ్యప్రాచ్యంలో యుద్ధం అత్యంత ప్రమాదకరమైన దశకు చేరుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్‌లోని నతాన్జ్ అణు కేంద్రం, ఇజ్రాయెల్‌లోని దిమోనా అణు సదుపాయం ఉన్న నగరంపై దాడులు జరిగినట్లు వచ్చిన నివేదికలతో పరిస్థితి మరింత తీవ్రంగా మారిందని ఆదివారం ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలపై అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) దర్యాప్తు చేస్తోందని టెడ్రోస్ తెలిపారు. ప్రస్తుతానికి రేడియేషన్ స్థాయిల్లో ఎలాంటి అసాధారణ పెరుగుదల నమోదు కాలేదని నివేదికలు చెబుతున్నా, అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెను ముప్పు సృష్టిస్తుందని హెచ్చరించారు. అన్ని పక్షాలు అత్యంత సైనిక సంయమనం పాటించాలని, శాంతే ఉత్తమ ఔషధమని పిలుపునిచ్చారు. యుద్ధం శాంతిని తీసుకురాదని, రాబోయే తరాలకు ద్వేషించడానికి కొత్త కారణాలను మాత్రమే నేర్పుతుందని ఆయన వ్యాఖ్యానించారు. అణు ప్రమాదాలు సంభవిస్తే స్పందించేందుకు ఇప్పటికే 13 దేశాల్లో తమ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు వెల్లడించారు. ఇదిలా ఉండగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని 48 గంటల్లోగా పూర్తిగా తెరవకపోతే, ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లను ధ్వంసం చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. అందులోనూ మొదట అతిపెద్ద ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకుంటామని తన సోషల్ మీడియా పోస్టులలో స్పష్టం చేశారు. ఇప్పటికే ఇరాన్ నౌకాదళం, వాయుసేనతో పాటు యాంటీ–ఎయిర్‌క్రాఫ్ట్ వ్యవస్థలను నిర్వీర్యం చేశామని, తమ సైనిక లక్ష్యాలకు దగ్గరగా ఉన్నామని ట్రంప్ పేర్కొన్నారు.

# దేశ స్వాతంత్ర్యం కోసం చిరునవ్వుతో ఉరి కొయ్యలను ముద్దాడిన విప్లవ కెరటం భగత్ సింగ్

**బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగల్లాడించిన భరతమాత ముద్దుబిడ్డ భగత్ సింగ్**

**భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని, జయంతులను అధికారికంగా నిర్వహించాలి**

**95వ వర్ధంతి సందర్భంగా కాగడాల ప్రదర్శన**

కడప బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక దేశ స్వాతంత్రం కోసం 23 సంవత్సరాల వయసులోనే బ్రిటిష్ పాలనకుల నిరంకుశ రాక్షస పాలనకు చరమగీతం పాడడానికి పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు ఉరి కొయ్యాలను చిరునవ్వుతో ముద్దాడిన అమరవీరుల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సాఖీ రాష్ట్ర అధ్యక్షుడు డి. ఎం. ఓబులేసు యాదవ్ అన్నారు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ దగ్గర కాగడాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సాఖీ రాష్ట్ర అధ్యక్షుడు డి. ఎం. ఓబులేసు యాదవ్, ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి నారాయణరెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఏ సత్తార్, సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ, బిఎస్పీ జిల్లా అధ్యక్షులు గుర్రప్ప, ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ ఉమెన్ రైట్స్ జాతీయ కన్వీనర్ జే వి రమణ, హేతువాద సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి ఆర్ వి ప్రసాద్ లు మాట్లాడుతూ ఆనాడు వందేమాతరం నినాదాన్ని ఇస్తే బ్రిటిష్ దొరలు భారతీయులలో తుపాకీ తుట్ల తోటి కాల్చి చంపుతున్న రోజులో నా దేహం మొక్కలైనా నా దేశాన్ని కాపాడుకుంటానని బ్రిటిష్ దొరలకు ఎదురొడ్డి పోరాడిన భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు పార్లమెంటులో బ్రిటిష్ దొరలకు వ్యతిరేకంగా కరపత్రాలు చల్లి ఇంక్విలాబ్ జిందాబాద్, తెల్లదొరలను దేశం నుండి తరిమి కొడదాం, వందేమాతరం అని నినదించిన వీరుల వర్ధంతి జయంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయనే డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు మార్చాలని ఆయనే డిమాండ్ చేశారు. ప్రజల ఐక్యతను చీల్చే మతోన్మాద రాజకీయాలు నేడు దేశంలో విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోనైనా.... నేటి కాలంలోనైనా అసలు సమస్యల నుంచి ప్రజల దృష్టి మరల్చి దోపిడీదారులకు ఉపకరించే, దేశ ద్రోహ కర్తవ్యాన్నే మతోన్మాద శక్తులు నెరవేరుస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశ స్వాతంత్ర్య సముపార్జన ధ్యేయంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన భగత్ సింగ్ స్వాతంత్ర్య అనంతరం కుల, మతాలకు అతీతంగా ధనిక, పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత సమసమాజ స్థాపన కలలు కన్నాడన్నారు. మతోన్మాద ముక్త భారతం సాదించడానికి భగత్ సింగ్ ఆలోచనలు, ఆయన చూపిన కార్యాచరణ, మనకు తరగని స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు.

ఇనుప కండరాలు, ఉక్కునరాలు గల యువత దేశానికి అవసరం అని ప్రభోదించి సూక్తిగా నిలిచి "ఆత్మ విశ్వాసంకు మించిన ఆయుధం లేదని చాటి చెప్పిన భగత్ సింగ్ ప్రేరణతో, యువజనులతో మమేకమై ఉత్తేజ, ఉద్వేగభరితమైన ఉద్యమాలు సాగిస్తూ సాఖీ యవజనుల గుండెల్లో నిలిచిందన్నారు. సామాజిక, న్యాయం, లౌకిక వాదన పరిరక్షణ, శాస్త్రీయ సోషలిజం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా శాంతి స్థాపన కోసం, అశ్లీల సాహిత్యం, అశ్లీల సినిమాల నిషేధం కోసం, దేశాన్ని చీల్చడానికి కుట్రలు చేసే వచ్చిన్నకర శక్తులకు వ్యతిరేకంగా, దేశ ఐక్యత, సమైక్యత కోసం కృషిచేస్తున్నదన్నారు. ఇంతటి పోరాట చరిత్ర కలిగిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ 95వ వర్ధంతి ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్, మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమానికి సాఖీ శ్రీకారం చెడుతుందని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం విద్యార్థులు యువత నడుం బిగించాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు,దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు యోగి వేమన యూనివర్సిటీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ అమృత్ కుమార్, కో కన్వీనర్ భరత్ సింహా, యువ న్యాయవాది సూర్యవంశీ యాదవ్, సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఇమ్రాన్, కెవిపిఎస్ నగర అధ్యక్షులు నరసింహ, జిల్లా అధ్యక్షులు వంశీ, నాయకులు బాబు, జస్వంత్, వంశి, ప్రవీణ్, జస్వంత్, గణేష్ పాల్గొన్నారు

# శాంతమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన నూతన షెడ్డు ప్రారంభం





**కొనయాపాలెం సిఎస్ఐ చర్చిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభోత్సవం..**

విజయవాడ బ్యూరో చీఫ్ మార్చ్ 22 నంది పత్రిక చందర్లపాడు మండలం కొనయాపాలెం గ్రామంలో ఆదివారం నాడు నందిగామ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్కాపూడి వరకుమార్ ఆధ్వర్యంలో సిఎస్ఐ చర్చి నందు వారి తల్లి మార్కాపూడి శాంతమ్మ జ్ఞాపకార్థం నాగమల్లేశ్వరరావు శాంతమ్మ గార్ల సౌజన్యంతో నిర్మించిన నూతన షెడ్డు ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ఎంతో అభినందనీయమని అన్నారు. శాంతమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన ఈ నూతన షెడ్డు చర్చి కార్యకలాపాలకు, విశ్వాసుల సౌకర్యాలకు ఉపయోగపడటం ఆనందకరమని పేర్కొన్నారు. సేవా దృక్పథంతో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని ఆమె కొనియాడారు. మార్కాపూడి కుటుంబ సభ్యులు తమ తల్లి జ్ఞాపకార్థం చేపట్టిన ఈ సేవా కార్యక్రమం గ్రామ ప్రజలకు, చర్చి విశ్వాసులకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆమె తెలిపారు. సమాజ హితం కోసం ముందుకు వస్తున్న దాతలను ప్రోత్సహించడం అవసరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్కపూడి వెంకటరావమ్మ, గ్రామ ఎంపీటీసీ గుత్తికొండ కల్పన, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ వాసిరెడ్డి ప్రసాద్, చర్చి పెద్దలు, గ్రామ నాయకులు, కూటమి నేతలు, పార్టీ కార్యకర్తలు, విశ్వాసులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# అమెరికా యుద్ధ దాహార్తికి బలవుతున్న చిన్న దేశాలు

**- యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో క్యాండిల్స్ ర్యాలీ- పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య**

నంద్యాల ప్రతినిధి. మార్చి 22 . (నంది పత్రిక ):అమెరికా యుద్ధ దాహార్తికి చిన్న దేశాలు బలవుతున్నాయని, యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదంతో నంద్యాలలో నిర్వహించిన క్యాండిల్స్ ర్యాలీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మురళీధర్ అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీ, బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య మాట్లాడుతూ అగ్రరాజ్యమైన అమెరికా తన ఆయుధాలను అమ్ముకునేందుకు చిన్న, చిన్న దేశాల మధ్య యుద్ధాలను నడిపించి పెద్దన్న పాత్ర పోషిస్తూ ఆయుధాలను అమ్ముకునే దుర్మార్గానికి పాల్పడుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 70 సంవత్సరాలుగా సామ్రాజ్యవాద దేశమైన అమెరికా ఇదే విధానాన్ని అవలంబిస్తుందని, గడాఫీని హతమార్చిందని, అలాగే ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను అన్వాయధాలు ఉన్నాయన్న సాకుతో అతనినీ హతమార్చడం జరిగిందని ఈశ్వరయ్య పేర్కొన్నారు. గల్ఫ్ దేశాలపై తన ఆధిపత్యాన్ని చెలాయించడానికి అమెరికా తన ఆయుధ, మిలిటరీ సంపత్తిని అక్కడ కేంద్రీకరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రస్తుతం ఇరాన్ పై కూడా యుద్ధం ప్రకటించి అటు ఇజ్రాయిల్ తో కలిసి తన గుత్తాధిపత్యాన్ని చాటుతుందని విమర్శించారు అమెరికా, ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం జరుగుతుంటే ఆ యొక్క మంటలు మన ఇంట్లో కూడా వ్యాపిస్తున్నాయని, నేడు గ్యాస్ దొరక్క పోవడానికి ఒక కారణమని, పెట్రోల్ రేట్లు పెరిగి, నిత్యవసర సరుకుల ధరలు మరింత పెరుగుతాయని ఆయన వివరించారు. వెనిజులా అధ్యక్షుడు ముదురోని కూడా అపహరించారని, అతని యొక్క ప్రైవేట్ సైన్యాన్ని హతమార్చి వెనిజులా నుండి మాదకద్రవాలు విక్రయిస్తున్నాడనే ఆరోపణలతో వెనిజులాలో ముదురోను, అతని భార్యను బందీలుగా చేపట్టడం జరిగిందన్నారు. చమురు నిల్వలను కొల్లగొట్టేందుకే అమెరికా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని, ఇటువంటి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు మన దేశ ప్రధాని మోడీ అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబాఫక్రుద్దీన్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్య, శ్రీనివాసులు, సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు రాధాకృష్ణ, భార్గవ్, సిపిఐ నాయకులు సోమన్న, పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీదేవితో పాటు సిపిఐ నాయకులు, మహిళా సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రెస్ రిపోర్టర్లను అని చెప్పి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసు నమోదు

**షాద్ నగర్ పట్టణ సీఐ సీతారాం వెల్లడి**




హైదరాబాద్ బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రికరిపోర్టర్లు మంటూ బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఘటనపై షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. పట్టణ సిఐ కె సీతారాం వెల్లడించిన ప్రకారం.. ఈరోజు తేదీ 22 మార్చి 2026 నాడు ఫిర్యాది గంగ బియాన్ అనే అతను పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేసినది ఏమనగా విట్యాల గ్రామ పరిధిలోని పొలంలోని గుట్టాను చదును చేయమని అట్టి భూమి యాజమాన్యం వారికి తెలుపగా వారు తేదీ 22.3. 2026 నాడు అట్టి ప్రాంతంలో పొలంలోని గుట్టాను చదును చేయగా మిగిలిన మట్టిని వారి యొక్క టిప్పర్లలో తీసుకుని షాద్నగర్ వైపు వెళుతుండగా మార్గం మధ్యలో పీర్లగూడ దగ్గర రాగానే రెండు బైకులు పై వచ్చిన నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా వచ్చి వారి యొక్క టిప్పర్లను ఆపినారు అంతటితో ఆగకుండా వారు ప్రెస్ ఆంధ్రజ్యోతి డిపార్ట్మెంట్ వారము అని వాటి టిప్పర్ డ్రైవర్లను బెదిరించి వారి దగ్గర నుంచి 20,000 డిమాండ్ చేసినారు అటు డబ్బులు వారి దగ్గర లేవని చెప్పిన వినకుండా టిప్పర్ డ్రైవర్లను బూతులు తిట్టి చేతులతో కొట్టడమే కాకుండా వారి దగ్గర ఉన్న 5,500 లాక్కోవడం జరిగినది దాంతో టిప్పర్ డ్రైవర్లు వారి యాజమానికి విషయం తెలుపుతుండగా అట్టి వ్యక్తులలో ఒక వ్యక్తి అట్టి ఫోన్ లాక్కొని వాళ్ళు ప్రెస్ వాళ్ళమని బండిని సీజ్ చేస్తామని చెప్పి బెదిరించి ఆ టిప్పర్ ని అక్కడి నుండి ఒక తెలియని ప్రదేశం లోపలికి తీసుకొని వెళ్లి అటు 20,000 ను ఫోన్ పే చేస్తేనే టిప్పర్లను వదులుతామని చెప్పి దొరకకుండా ఇబ్బంది పెట్టినారు. అట్టి వ్యక్తుల పేర్లు రాజు యాదవ్, జంగయ్య అలియాస్ జగన్ అని తెలిసినదనీ పై ఫిర్యాదు పై షాద్ నగర్ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

# ఏపీలో రేషన్ షాపుల్లో మళ్లీ కిరోసిన్ పంపిణీ

**ఏపీలో వచ్చే సోమవారం నుంచి లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ**

అమరావతి బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21వ తేదిన రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదిన చేరనున్నట్టు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అప్పటి వరకు సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్ ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

## కొత్తూరు సుబ్బారాయుని సన్నిధిలో ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ పూజలు..!



పాణ్యం ప్రతినిధి. నంది పత్రిక.మార్చి 22. ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సన్నిధిలో కర్నూలు ఉమ్మడి జిల్లా విజిలెన్స్ ఎస్పీ చౌడేశ్వరి ఐపీఎస్ అధికారి ఆదివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు ఆమెను పూలమాలలు, శేష వస్త్రములతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్ర పటము, ప్రసాదము అందజేశారు ఈ కార్యక్రమంలో కుమారుడు, బంధువులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు.. స్టీల్ ప్లాంట్‌కు రేపు భూమి పూజ..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి మరో ముందడుగు పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు రేపు(సోమవారం) భూమి పూజ జరగనుంది. కేంద్ర మంత్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. రేపు మధ్యాహ్నం నేరుగా నక్కపల్లి మండలం రాజయ్యపేటకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.40 గంటలకు ఎక్స్‌పీరియన్స్ జోన్ సందర్శించటంతో పాటు ఏఎంఎన్ఎస్ ఇండియా స్టీల్ ప్లాంట్ మోడల్‌ను పరిశీలిస్తారు. అనంతరం కేంద్ర మంత్రులతో కలిసి శంకుస్థాపన ఫలకం ఆవిష్కరించనున్నారు. సాయంత్రం 4.50 గంటలకు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించనున్నారు. ఈ భూమి పూజకు ఆర్సెలార్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ నారాయణ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ప్రతినిధులు వస్తున్నారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి, పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

**లక్ష కోట్ల రూపాయల పెట్టుబడి..** సుమారు 1,35,964 కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. ఇది రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద పారిశ్రామిక పెట్టుబడులలో ఒకటి విశేషం. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ - నిప్పాన్ స్టీల్ సంస్థలు ఏడాదికి 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ సంస్థలు అత్యంత ఆధునికమైన, పర్యావరణహితమైన సాంకేతికతను ఇక్కడ ఉపయోగించనున్నాయి.



# శాలివాహన చక్రవర్తి - కవయిత్రి మొల్ల సాంస్కృతిక వైభవం





**విజయవాడ బ్యూరో చీఫ్ మార్చ్ 22 నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ఓబీసీమోర్చా ఆధ్వర్యంలో విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ గ్రౌండ్ నందు ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మహా సభలో బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌లి ముఖ్య అతిథి గా మాట్లాడుతూతొలకరి జల్లు భూమి మీద పడితే అద్భుతమైన సువాసన వెదజల్ళుతుందినేల తల్లి మొక్క కి మంచి వనరులు ఇచ్చి వృక్షాన్ని ఇస్తుందిమట్టి కారణంగా పుట్టాము ఎదుగుతాము మళ్ళీ అంతర్ధనం అవుతాముబ్రహ్మ విష్ణు మహేశ్వర రూపమే మట్టిమట్టిని నమ్ముకున్న కుమ్మరులందరు అలాంటి గొప్ప అంశం తో పుట్టారుకుండని తయారు చేసి ఆహారపదార్ధాలని ఉడికించి తినే ప్రక్రియ తో మంచి మేధస్సు ని తెచ్చుకోగలుతున్నాముఅలాంటి మట్టి పాత్ర లతో తయారుచేసేది గొప్ప వృత్తి శాలివాహన శకం అనేది మనం చెప్పుకుంటాము దండ యాత్రలకి వచ్చిన విదేశీయులని తరమికొట్టి శాలివాహన జాతి చరిత్ర లో లికించబడేలా చేసారు..శాలివాహన శకం కుమ్మరి నుంచి రాజు గా ఎదిగిన చరిత్ర ఉంది శాలివాహన జయంతిని ఈ తరం రాబోయే తరం తో పాటు అందరు తెలుసుకోవాల్సి ఉంటుంది...అన్ని వైష్ణవి దేవాలయాలలో కుండలో తయారుచేసే వాటిని మాత్రమే నైవేద్యం పెట్టాలి..ఏ వృత్తి అయితే స్వామి వారికీ ఇష్టమో అలాంటి వృత్తి వృద్ధి చెందేలే కృషి చేద్దాము అలాంటి కుమ్మరి వృత్తి ని అందరు గౌరవించాలి...ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క కుమ్మరి సోదరి సోదరిమనులకి ధన్యవాదాలు శాలివాహన చరిత్ర ని రాష్ట్ర పండగగా చేయాలనీ నిర్ణయించటం తో కుమ్మరి జాతి ఖ్యాతి పెంచేలా జరుగుతుందిసభకు ఓబిసి మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీ నివాస్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో రోంగల గోపి శ్రీనివాసరావు బిజెపి ఓ బి సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు,

పేరేపి ఈశ్వరరావు శాలివాహన కుమ్మరి కార్పోరేషన్ చైర్మెన్,అడ్డూరి శ్రీరామ్ బిజెప ఎన్టీఆర్ జిల్లా బిజెపి తిరుపతిరావు బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు,సెగ్గం శ్రీనివాసరావు బిజెపి ఒంగోలు జిల్లా అధ్యక్షులు,శశికుమార్ పల్నాడు జిల్లా అధ్యక్షులు మరియు కుమ్మరి శాలివాహన నాయకులు మడపాక శ్రీనివాసరావు,భాస్కర శ్రీనివాసరావు, గొల్లపల్లిలలిత్ ప్రజాపతి,నారెల్ల భసవేశ్వరరావు,పురుషోత్తం, ఐలాపురం ఎం వి వి ఎస్ ఎన్ జీఎన్ఆర్ రాకేష్ బాబు,రాజకుమార్ వడియార్ మరియు బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు బలివాడ శివకుమార్ పట్నాయక్, చారుగుడి శివలలిత,సుబ్రమణయ్య యాదవ్ ,విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం రైతు సంఘం కృషి







## రైతుల అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

## స్వామినాధన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలి

## ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశంలో వక్తల పిలుపు

**ఏలూరు, బ్యూరో చీఫ్ మార్చి 22. నంది పత్రిక** రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం సమావేశంలో వక్తలు చెప్పారు. రైతు మనుగడ కోసం ఉద్యమాలు సాగించాలని వారు పిలుపునిచ్చారు. ఆదివారం ఏలూరులోని యుటిఎఫ్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పంటల రైతులు కనీస మద్దతు ధరలు రాక, పంటలు కొనే నాథుడు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం నేపథ్యంలో ఆక్వా, మొక్కజొన్న, మిర్చి, మామిడి, అరటి, కోకో, కొబ్బరి, వర్జీనియా పొగాకు తదితర పంటలు కొనుగోలు సక్రమంగా జరగడం లేదన్నారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వాలు మాటలు చెబుతున్నాయి తప్ప ఆచరణలో రైతులను ఆదుకునే చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ నష్టాలతో అన్నదాతల ఆత్మహత్యలు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. రైతులకు ఉపయోగకరమైన చట్టాలు కాకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టే చట్టాలను తీసుకు వస్తున్నారని చెప్పారు. దీనివలన రైతుల వ్యవసాయం నాశనం అవుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కార వేదికగా కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు అన్ని విధాల జయప్రదం అయ్యేందుకు రైతాంగంతోపాటు వివిధ వర్గాల, తరగతుల ప్రజలు, ఉద్యోగ, కార్మిక, వర్తక-వాణిజ్య సంస్థలు అందరూ సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పూర్వ అధ్యక్షులు బి.బలరాం, ప్రముఖులు రావి గోపాలకృష్ణయ్య, వ్యవసాయ శాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ జి. ప్రసాదరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. లింగరాజు, డి.ఎన్. వి.డి ప్రసాద్, కోకో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పానుగంటి అచ్యుతరామయ్య, పర్వతనేని సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్రామిక మహిళా నాయకురాలు ఎం. నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. శ్యామల రాణి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, ఏవిఆర్ విజ్ఞాన్ కేంద్రం కార్యదర్శి జి. నరసింహారావు, ప్రజా సంఘాల నాయకులు పంపన రవికుమార్, ఎం.ఇస్సాకు తదితరులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23 మహాసభలు తొలిసారిగా రైతు ఉద్యమాల కేంద్రం ఏలూరులో నిర్వహించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మహాసభల అన్ని విధాలా తోడ్పడతామని చెప్పారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులుగా మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, ఎస్.కె.ఎం. రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, అధ్యక్షులుగా ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎం.ఎల్.సి. బొర్రా గోపిమూర్తి, అసోసియేట్ అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర పూర్వ అధ్యక్షులు బి.బలరాం, కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, అసోసియేట్ కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.రవి, కోశాధికారిగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, గౌరవ సలహాదారునిగా వ్యవసాయ శాఖ రిటైర్డ్ జె.డి. గోగులమండ ప్రసాదరావు లతోపాటు మరి కొంతమంది ప్రముఖులతో ఆహ్వాన సంఘం ఏర్పడింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా నాయకులు గుండపనేని సురేష్, గంట పాపారావు వివిధ మండలానికి వచ్చిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. కే శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి.

# నీరు జీవకోటికి ప్రాణాధారం పొదుపు చేద్దాం భావితరాల కోసం.




34వ "ప్రపంచ నీటి దినోత్సవం" సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో నీటి పొదుపుపై అవగాహన ర్యాలీ, కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడిమాల శ్రీనివాసరావు ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ ముఖ్య అతిథులుగా విచ్చేసి మంచినీటి ప్రాముఖ్యత పై ప్రజలకు వివరిస్తూ ఐక్యరాజ్య సమితి ఈ సంవత్సరమును "నీరు,లింగ సమానత్వం," నీరు ప్రవహించే చోట సమానత్వము పెరుగుతుందని,నీరు అందరికీ సమానంగా అందితే సమాజంలో సమానత్వము మరియు ఐక్యత పెరుగుతాయని ,నీరు జీవకోటికి ప్రాణాధారం నీరు లేనిదే జీవం లేదు మనకు లభిస్తున్న నీటిలో మూడు శాతం మాత్రమే అందులో 0.3 నీరు మాత్రమే త్రాగుటకు అనుకూలమైనది మిగతా నీరు అంతా ధ్రువ ప్రాంతాల్లో ఘన రూపంలో ఉందని మిగతా 97% అంతా సాగుకు, త్రాగుటకు ఉపయోగకరము కానీ నీరని ఉన్న నీటిని పొదుపుగా వాడి భవిష్యత్ తరాల కోసం పొదుపు చేయాలని ప్రతి వర్ష బొట్టును సంరక్షించాలని, అలాగే వృధాను అరికట్ట అరికట్టాలని. జలమే సకల ప్రాణులకు జీవాధారం అని లేకుంటే మానవ మనుగడ ఊహించలేం కావున ప్రతి ఒక్కరం జల సంరక్షణ కోసం పునరంకితం కావాలని కోడిమాల శ్రీనివాసరావు మరియు రతన్ సింగ్ ఠాగూర్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సొసైటీ బాధ్యులు దేవి శ్రీ ప్రసాద్, నీరజ్,రుత్విక్, విష్ణు, రోహిత్ ,అర్జున్ కార్తికేయ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ఈ ఓ రమణ రాజు పై చర్యలు తీసుకోండి

## దేవస్థానం ఈవో కు ఎస్ఐ లేఖ

## ఎస్పీ ఆదేశాలతో విచారణ ముమ్మరం



**ఏలూరు బ్యూరో చీఫ్ మార్చి 22 నంది పత్రిక** జిల్లా ఎస్పీ ప్రతాప్ కిషోర్ ఆదేశాలతో ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగిన నకిలీ టికెట్లు స్కామ్ విచారణ ముమ్మరం చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడైన రాజు కాల్ డేటాను పోలీసులు పరిశీలిస్తున్నారు. అతను పారిపోవడానికి కారకులైన అతని తండ్రి, దేవస్థానం ఏఈఓ రామనరాజు, అతని స్నేహితుల వివరాలను సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. నకిలీ టికెట్లు స్కామ్ కి సంబంధించి కుమారుడిని తప్పించిన ఏఈఓ రమణరాజు పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఆదేశాలతో ద్వారకా తిరుమల ఎస్సై సుధీర్ దేవస్థానం ఈవో భద్రాజి కి లేఖ రాశారు. బాధ్యతాయుతమైన పోస్టులో ఉండి దేవాలయంలో పెద్ద తప్పు చేసిన కుమారుడిని,ఉం నిజాయితీగా పోలీసులకు అప్పగించాల్సిన అధికారి , తప్పించడమే కాకుండా, కనీసం ఆచూకీ లేకుండా చేయడాన్ని పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. దేవస్థానం టికెట్లు స్కామ్ కి సంబంధించిన కేసును జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఛాలెంజ్ గా తీసుకున్నట్లు సమాచారం. ఎప్పటికప్పుడు దీనిపై కింద స్థాయి అధికారులకు తగు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఈ కేసులో ఎంతటి వారి పైన అయినా చర్యలు తీసుకునేలా పోలీసులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నకిలీ టిక్కెట్లు స్కాముకు సంబంధించి, ఇటు దేవదాయ శాఖ అధికారులు, అటు పోలీసు అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేయించి టిక్కెట్లు స్కాంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి శిక్షపడేలా కృత నిశ్చయంతో ఉన్నారు. టికెట్లు స్కాము కు సంబంధించి పెద్ద వ్యక్తుల సహకారం లేకపోతే ఇంత ధైర్యంగా స్కాముకు పాల్పడతారా అనే ఆలోచన ప్రతి ఒక్కరిలో మెలుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ ఈ కేసులో జరిగే పరిణామాలు మిగతా దేవాలయాలకు కనువిప్పు కలగాలి.

# పేదల ఆకలిపైన గరికపాటికి బాధ్యత లేదా...?

ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక ప్రవచనకర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత గరికపాటి నరసింహారావు చేసిన కొన్ని వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపాయి. పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం, అందులో భాగంగా ఇచ్చే కోడిగుడ్డు పంపిణీపై ఆయన చేసిన వ్యాఖ్యలు కేవలం ఒక చర్చగా మిగిలిపోకుండా, పేదరికం, విద్య, సామాజిక గౌరవం అనే అంశాలపై పెద్ద యుద్ధానికే దారితీశాయి. ఒక పండితుడి నోట వచ్చిన మాటలు అట్టడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయా? లేక విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపాయా?సాధారణంగా గరికపాటి ప్రవచనాలు సంప్రదాయం, ధర్మం, నైతిక విలువల చుట్టూ తిరుగుతుంటాయి. అయితే, ఒకానొక సందర్భంలో ఆయన మధ్యాహ్న భోజన పథకం గురించి మాట్లాడుతూ, పిల్లలు చదువుకోవడానికి పాఠశాలకు రావడం లేదు, కేవలం అక్కడ ఇచ్చే కోడిగుడ్డు కోసమే వస్తున్నారు. పాఠశాలలు విద్యా కేంద్రాలుగా కాకుండా గుడ్డు కేంద్రాలుగా మారిపోతున్నాయి అని వ్యాఖ్యానించారు. ఈ మాటలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సమాజం రెండుగా చీలిపోయింది. ఒక వర్గం ఆయన మాటల్లోని వ్యంగ్యాన్ని తప్పుబడుతుంటే, మరో వర్గం ఆయన ఉద్దేశ్యం విద్యా నాణ్యతను పెంచడమేనని సమర్థిస్తోంది.భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ఆకలి అనేది కేవలం కడుపుకు సంబంధించిన సమస్య కాదు, అది ఒక సామాజిక శాపం. గరికపాటి అన్నట్లు పిల్లలు గుడ్డు కోసమే బడికి వస్తున్నారనుకుంటే, అది ఆ వ్యవస్థ లోపం కాదు, ఆ బిడ్డ పుట్టిన ఇంటి పేదరికం. 1995లో దేశవ్యాప్తంగా ప్రారంభమైన ఈ పథకం వెనుక ఉన్నది కేవలం భోజనం పెట్టాలనే ఆలోచన మాత్రమే కాదు. ఆకలితో ఉన్న కడుపు అక్షరాన్ని జీర్ణించుకోలేదు. చీఖీనూ-5 సర్వే ప్రకారం, మన దేశంలో నేటికీ 35% పైగా పిల్లలు పోషకాహార లోపంతో కుంగిపోతున్నారు.చాలామంది దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల పిల్లలకు పాఠశాలలో పెట్టే భోజనమే ఆ రోజుకు అత్యంత నాణ్యమైన ఆహారం.గ్రామీణ ప్రాంతాల్లో ఒక కూలి పని చేసే తల్లి తన బిడ్డను బడికి పంపుతుందంటే, అక్కడ తన బిడ్డకు కడుపు నిండా అన్నం పెడతారని, ఒక గుడ్డు పెట్టి ఆరోగ్యాన్ని కాపాడతారని ఆమె నమ్ముతుంది. గరికపాటి అన్నట్లు అది "గుడ్డు కేంద్రం" కావచ్చు, కానీ ఆ గుడ్డే ఆ బిడ్డను బడి గడప తొక్కేలా చేస్తోంది. అక్షరం నేర్చుకోవడానికి ఆకలి అడ్డు రాకూడదనేది ఈ పథకం ఉద్దేశ్యం. గరికపాటి వ్యాఖ్యలపై విద్యార్థి సంఘాలు, ముఖ్యంగా ూఖీ× (స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) తీవ్రంగా స్పందించాయి. వారి వాదనలో ఉన్న ముఖ్య అంశాలు ఇవే సంపన్న కుటుంబాల నుంచి వచ్చిన వారికి లేదా సమాజంలో గౌరవప్రదమైన స్థానాల్లో ఉన్నవారికి, ఒక గుడ్డు విలువ తెలియకపోవచ్చు. కానీ పూట గడవని కుటుంబానికి అది అమృతం. ఆకలిని ఎగతాళి చేయడం విజ్ఞత అనిపించుకోదు. బడికి వచ్చే పిల్లలందరూ ఒకే ఆర్థిక స్థితి కలిగిన వారు కాదు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి కూర్చుని తినే ఈ భోజన పథకం ఒక సామాజిక విప్లవం. దీన్ని తక్కువ చేసి మాట్లాడటం అంటే సామాజిక సమానత్వాన్ని అవమానించడమే. పేద విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కించపరిచినందుకు ఆయన బహిరంగంగా క్షమాపణ చెప్పాలని విద్యావేత్తలు డిమాండ్ చేశారు.ఏదైనా ఒక విషయాన్ని విశ్లేషించేటప్పుడు నాణేనికి ఉన్న రెండో వైపును కూడా చూడాలి. గరికపాటి మద్దతుదారులు ఆయన వ్యాఖ్యలను సమర్థిస్తూ కొన్ని వాదనలు వినిపిస్తున్నారు .ప్రభుత్వాలు కేవలం సంక్షేమ పథకాల మీద పెడుతున్న శ్రద్ధను, బోధనా నాణ్యత మీద పెట్టడం లేదనేది ఆయన ప్రధాన ఉద్దేశ్యం కావచ్చు. బొమ్మలు చూపిస్తాం, భోజనం పెడతాం రండి అని పిలవడం కంటే, అద్భుతమైన జ్ఞానాన్ని ఇస్తాం రండి అని పిలిచే స్థాయికి మన పాఠశాలలు ఎదగాలనేది ఆయన ఆవేదన కావచ్చు. ఆయన ప్రవచనకారుడు కాబట్టి, విషయాన్ని నొక్కి చెప్పడానికి కొన్నిసార్లు అతిశయోక్తులు వాడుతుంటారు. పాఠశాలల్లో చదువు కంటే ఇతర అంశాలకు ప్రాధాన్యత పెరిగిపోతోందన్నది ఆయన భావం.అయితే, ఉద్దేశ్యం ఏదైనా వాడిన భాష, ఉదాహరణ పేద ప్రజల మనోభావాలను గాయపరిచాయనేది కాదనలేని సత్యం.ఈ వివాదం మన ముందు కొన్ని ముఖ్యమైన ప్రశ్నలను ఉంచింది.పాఠశాలలు కేవలం భోజన శాలలుగా మిగిలిపోతున్నాయా?ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎందుకు పడిపోతున్నాయి? కేవలం భోజనం పెడితే సరిపోదు, ఆ భోజనం తిన్న విద్యార్థి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలి. కానీ, ఆ స్థాయికి ఎదగాలంటే ముందు అతడి ఆరోగ్యం బాగుండాలి. కాబట్టి ఆహారం-అక్షరం అనేవి ఒకదానికొకటి పూరకాలు (జశీఎజూశ్రీవఎవఊఞతీఎ) తప్ప, వ్యతిరేకాలు కావు.మధ్యాహ్న భోజనం వల్ల బడులలో విద్యార్థుల హాజరు శాతం (ాా్వఅఋఅఎవ) పెరిగింది.బాలికా విద్యా ప్రోత్సాహంలో ఈ పథకం కీలక పాత్ర పోషించింది.మాల్‌న్యూట్రిషన్ (పోషకాహార లోపం) వల్ల వచ్చే రోగాల నుండి దేశ భవిష్యత్తును కాపాడుతోంది.మేధావుల బాధ్యత . ఒక సున్నితమైన విజ్ఞప్తి సమాజంలో గరికపాటి లాంటి వ్యక్తులకు ఎంతో గౌరవం ఉంటుంది. వేల మంది వారి మాటలను అనుసరిస్తారు. అటువంటి వారు మాట్లాడేటప్పుడు సామాజిక స్పృహతో ఉండటం అవసరం.ఎవరూ ఇష్టపడి పేదరికంలో పుట్టరు. ఆకలిని ఎగతాళి చేయడం అంటే వారి అస్తిత్వాన్ని అవమానించడమే.విమర్శలు చేసేటప్పుడు అవి వ్యవస్థను సంస్కరించేలా ఉండాలి కానీ, ఒక వర్గాన్ని కించపరిచేలా ఉండకూడదు. చివరగా, గరికపాటి గుడ్డు వివాదం మనకు నేర్పిన పాఠం ఏమిటంటే ,భారతదేశం లాంటి దేశంలో సంక్షేమ పథకాలు కేవలం రాజకీయ లబ్ధి కోసం కావు, అవి లక్షలాది మంది జీవనధారలు.పాఠశాలకు గుడ్డు కోసం వచ్చే విద్యార్థిని మనం తప్పు పట్టాల్సిన అవసరం లేదు. వాడు గుడ్డు కోసం వచ్చినా, కంచం ముందు కూర్చున్నప్పుడు అక్షరాన్ని కూడా రుచి చూస్తాడు. ఆ అక్షరమే రేపు వాడిని తన కాళ్ల మీద తాను నిలబడేలా చేస్తుంది. అప్పుడు వాడి బిడ్డకు గుడ్డు కోసం బడికి పంపాల్సిన అవసరం లేని స్థితిని వాడే సృష్టించుకుంటాడు.పాఠశాలల్లో భోజనాన్ని ఆపడం కాదు, భోజనంతో పాటు అద్భుతమైన జ్ఞానాన్ని కూడా వడ్డించడం. విద్యా వ్యవస్థను విమర్శించేటప్పుడు పేదవాడి ఆకలిని తూలనాడకుండా, వారికి నాణ్యమైన చదువు ఎలా అందాలో సూచించే మేధోమథనం జరగాలి.

## హైప్డ్ సంవాదిని... వాట్సాప్‌కు పోటీగా దేశీయ యాప్

భారతదేశంలో వాట్సాప్‌కు పోటీగా మరో కొత్త స్వదేశీ మెసేజింగ్ యాప్ 'హైప్డ్ సంవాదిని' అందుబాటులోకి వచ్చింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పరిధిలోని ఏఐసీటీఈకి చెందిన 'అనువాదిని ఏఐ' ఈ యాప్‌ను రూపొందించింది. 'హైప్డ్ సంవాదిని' పేరుతో విడుదలైన ఈ యాప్, ప్రైవసీ, భద్రత, బహుభాషా సౌలభ్యమే లక్ష్యంగా పనిచేస్తుంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్ల కోసం ఇది అందుబాటులో ఉంది. ఈ యాప్‌లో పలు ప్రత్యేకమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచారు. సిమ్ స్వాప్ మోసాలను గుర్తించేందుకు 'సిమ్, డివైస్ బైండింగ్' అనే ఫీచర్‌ను జోడించారు. దీనివల్ల యూజర్ ప్రమేయం లేకుండా సిమ్ మారితే వెంటనే అప్రమత్తం చేస్తుంది. అలాగే, ఫోన్ నంబర్ షేర్ చేయకుండా 'డైనమిక్ చాట్ ఐడీల' ద్వారా ఇతరులతో కనెక్ట్ అయ్యే అవకాశం కల్పించారు. దీనివల్ల వ్యక్తిగత గోప్యతకు భంగం వాటిల్లదు.

# పెదాలకు అండగా నేను ఉంటాను.

**ఎంపీ ఈటల రాజేందర్.**
**రేవంత్ రెడ్డి నువ్వు పేదల భూములను గుంజుకుంటుంటే మేము చూస్తూ ఊరుకోం బిడ్డా.**
**ఎకరం భూమి గుంజుకొని 400 గజాలు ఇస్తామనే దరిద్రపు స్కీం రూపకర్త కెసిఆర్.. అందుకు రేవంత్ రెడ్డి కూడా ఏం తక్కువ కాదు.**
**పెద్దలు ఆదేశాలతో పేదల మీద దౌర్జన్యం చేసే బి కేర్ఫుల్ అని పోలీసులను హెచ్చరిస్తున్నాను.**
**పేదల బతుకులలో మట్టి కొట్టడమేనా మీ ధర్మం అని రేవంత్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను.**
**అధికారం ఉందని విర్రవీగితే ప్రజలు కేసీఆర్ ఫీజు పీకారు.. మీ ఫీజు కూడా పీకుతారు జాగ్రత్త.**

కోహెడ భూభాదితుల సంఘం ధర్నాలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్.కోహెడ గ్రామంలో ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు భూతల్లిని నమ్ముకొని ఇక్కడ నివసిస్తున్నారు. నాలుగు తరాలుగా ఆ భూములను దున్నుకొని జీవనం కొనసాగిస్తున్నారో... వారికి ఆనాటి ప్రభుత్వాలు ఎంక్వయిరీ చేసి పట్టాలు ఇవ్వడం జరిగింది. 12 సంవత్సరాల పైబడి పేదలు భూముల పైన జీవనం కొనసాగిస్తే ఆ భూములను ముట్టుకునే అధికారం ఎవరికి ఉండదు. రింగ్ రోడ్డు పడుతున్నప్పుడు పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములకు కూడా డబ్బులు ఇచ్చి తీసుకోవాలని మేము డిమాండ్ చేశాము. అప్పుడు అసైన్డ్ భూములు వారికి కూడా డబ్బులు వచ్చాయి. అసైన్డ్ భూములు అమ్ముకునే అధికారం లేదు కానీ అనుభవించే అధికారం శాశ్వతంగా ఉంటుంది. వాటిని గుంజుకునే అధికారం ఎవరికి లేదు.. గవర్నమెంట్ అంటే ఎవడబ్బ జాకీర్ కాదు గవర్నమెంట్ అంటే తెలంగాణ ప్రజలు. బయట రాష్ట్రాలలో 15-20 ఏళ్ల అసైన్డ్ భూముల మీద జీవనం సాగించినవారికి ఆ భూములను అమ్ముకునే అధికారం ఇచ్చారు.. కాని కెసిఆర్ వచ్చిన తర్వాత ఒక దరిద్రపు స్కీం తీసుకొచ్చాడు అదే ల్యాండ్ పూలింగ్....దాని పేరుతో ఒక ఎకరం గుంజుకొని 400 గజాలు ఇచ్చాడు. ప్రభుత్వానికి భూమి ఎక్కడ అవసరం వచ్చినా పేదల భూమి మాత్రమే ఎందుకు గుంజుకుంటున్నారు ? గవర్నమెంట్ భూములు లేవా ? ఆనాడు కెసిఆర్ ఈ భూముల గుంజుకొని 300 గజాల చొప్పున ఇస్తానని ఇప్పటికి ఇవ్వకుండా వారి కళ్ళల్లో మట్టి కొట్టాడు. నాది ఇందిరమ్మ రాజ్యం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి కూడా అదే చేస్తున్నాడు.నువ్వు మా షావుకారు గుట్టలకు సంబంధించిన భూములకు కంపెన్సేషన్ ఇవ్వు లేకపోతే నీ భరతం పడతామని హెచ్చరిస్తున్నాను. అది చాలక మార్కెట్ కోసం కోహెడలో 159 మంది రైతులు సాగు చేస్తున్న 239 ఎకరాలు భూములను మేము తీసుకుంటాం మీరు ఎవరు అడగొద్దు, ధర్నాలు చేయొద్దు.. చేస్తే కేసులు పెడతాం అంటే చూస్తూ ఊరుకోం బిడ్డ. పేద మహిళలు టెంటు వేసుకుంటే పోలీసోళ్ళు గుంజుకొని వెళ్తున్నారంట... పోలీసులు ఉన్నది పేదల మీద దౌర్జన్యం చేయడానికి కాదు.పోలీసులు ప్రజల కోసం, పేదల కోసం, న్యాయం కోసం, ధర్మాన్ని రక్షించడం కోసం ఉంటారనుకుంటాం.. కానీ పెద్దలు ఆదేశాలతో పేదల మీద దౌర్జన్యం చేస్తే వాళ్లు ఒంటరి వాళ్ళు కాదు బి కేర్ఫుల్ అని హెచ్చరిస్తున్నాను.పాత షావుకారు గుట్టలకు ఏ కంపెన్సేషన్ అయితే ఇస్తా అన్నావో అది ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. కోహెడ గుట్టలను గుంజుకునే ప్రయత్నం చేయవద్దని డిమాండ్ చేస్తున్నాను.



ఒకవేళ తీసుకోవాలి అనుకుంటే ప్రజలు, రైతులతో మాట్లాడి వాళ్ళతో ఆలోచన చేయి.. కానీ అధికారం నీ చేతిలో ఉందని వారిపై దౌర్జన్యం చేస్తే భారతీయ జనతా పార్టీగా ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరిస్తున్నాం. ఏం రాజ్యం నీది, ఏం దౌర్జన్యం మీది, పేదల బతుకులలో మట్టి కొట్టడమేనా మీ ధర్మం అని రేవంత్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను.

**రేవంత్ రెడ్డి తక్షణమే** నీ ఎమ్మార్వో, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు వచ్చి రైతులతో మాట్లాడి దీనికి ఒక పరిష్కారం చెప్పమని చెప్పడానికి వచ్చాను నేను.

కలెక్టర్ నారాయణ రెడ్డి
మీరు వెంటనే స్పందించి

నీ ముఖ్యమంత్రితో మాట్లాడుకుని కోహెడ గుట్టల పేదల భూములకు కంపన్సేషన్ ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నాను. ఆనాటి కేసిఆర్ పభుత్వం ఉందని కళ్ళు నెత్తికెక్కి మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు అని విర్రవీగితే... ఫీజు పీకేశారు, పాతాళంలో పాతేశారు. మీరు కూడా మళ్ళీ ఆనాడు కేసీఆర్ ఎలా అయితే పేదల పైన దౌర్జన్యం చేశాడో, పేదల భూములు గుంజుకున్నాడో.. వాళ్లకు ఏ గతి పట్టిందో మీకు అదే గతి పడుతుంది. కోహెడ నడిబొడ్డు నుండి నేను హెచ్చరిస్తున్నాను ఈరోజు నేను ఒక్కడినే రావచ్చు రేపు భారతీయ జనతా పార్టీ మొత్తం వస్తుంది పేదలకు అండగా ఉంటుంది. నాకు చాలా బాధనిపించే అంశం ఏమిటంటే కోహెడ గ్రామం చైతన్యవంతమైన గ్రామం, పెద్ద జనాభా ఉన్న గ్రామం... పేదలు రోడ్లమీద ఉండి ఇంత ఇబ్బంది పడుతుంటే దిక్కుమాలిన పార్టీలు, జెండాలు ఉండొచ్చు... కానీ పేదలకు అండగా ఉండకపోతే బిడ్డ మీ సంగతి చెప్తారని నాయకులను హెచ్చరిస్తున్నాను. కోహెడ గ్రామంలో ఈ సమస్య పరిష్కారంలో మా వంతుగా మీకు అండగా ఉంటానని హామీ ఇస్తున్నా అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.

## చంద్రబాబు సీఎం కావడం ఏపీ ప్రజల అదృష్టం

### కేంద్ర మంత్రి కుమారస్వామి



చంద్రబాబు నాయుడు వంటి దార్శనికుడు ముఖ్యమంత్రిగా ఉండడం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమని కేంద్ర మంత్రి కుమారస్వామి పేర్కొన్నారు. సోమవారం ఉదయం అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో జరగనున్న స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు కుమారస్వామి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర మంత్రి కుమారస్వామికి బీజేపీ నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. ఏపీ సీఎం చంద్రబాబుపై ప్రశంసలు కురిపించారు. ఇండియాలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు సోమవారం శంకుస్థాపన చేయబోతున్నామని, సీఎం చంద్రబాబు నాయుడు కృషికి, చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో అదృష్టవంతులని అన్నారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన విశాఖ స్టీల్‌ప్లాంట్ హిల్‌టాప్ గెస్ట్‌హౌస్‌కు చేరుకోనున్న కుమారస్వామి రాత్రికి అక్కడే బస చేయనున్నారు. సోమవారం ఉదయం సీఎం చంద్రబాబుతో కలిసి స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ కంపెనీలు సంయుక్తంగా రూ.1,47,162 కోట్ల పెట్టుబడితో స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నాయి ([illegible]). లక్సెంబర్గ్‌కు చెందిన ఆర్సెలార్ మిట్టల్, జపాన్‌కు చెందిన నిప్పన్ స్టీల్ కంపెనీలు (ఏఎంఎన్ఎస్) ఈ భారీ ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. మొదటి దశలో 7.3 మిలియన్ టన్నులు, రెండో దశలో 10.5 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో పనులు చేపట్టనున్నారు. 2029 నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 60 వేల నుంచి 65 వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయి.

## సమాజంలో పరిస్థితుల అవగాహన అవసరం.

ప్రస్తుతం సమాజంలో కుటుంబ వ్యవస్థలో కొన్ని ఆందోళనకర పరిస్థితులు కనిపిస్తున్నాయి.

పెళ్లైన దంపతులకు పిల్లలు పుట్టకపోవడం ఒక సమస్యగా మారుతుండగా, మరోవైపు ఆడ,మగ పిల్లల విషయంలో ఇంకా వివక్ష కొనసాగుతుండటం బాధాకరమని సామాజిక కార్యకర్తలు అంటున్నారు.పిల్లలు ఎలా పుడతారు శాస్త్రీయ నిజంపిల్లలు పుట్టడం అనేది స్త్రీ పురుషుల జన్యు కణాల కలయిక వల్ల జరుగుతుంది. మహిళల అండంలో ఎప్పుడూ ఙ క్రోమోజోమ్ మాత్రమే ఉంటుంది. పురుషుల వీర్యంలో ఙ లేదా్ క్రోమోజోమ్ ఉంటుంది. అంటే పిల్ల ఆడగా పుడుతుందా, మగగా పుడుతుందా అనేది పురుషుడి వీర్యంలోని క్రోమోజోమ్‌పై ఆధారపడి ఉంటుంది. అందువల్ల ఆడ పిల్ల పుట్టిందని మహిళను నిందించడం శాస్త్రీయంగా పూర్తిగా తప్పు అని వైద్యులు చెబుతున్నారు.ఆడపిల్లలపై వివక్ష అమానుష ఘటనలుఅయితే కొంతమంది ఇంకా వంశానికి మగపిల్లలు కావాలని భావిస్తూ ఆడపిల్లలను చిన్నచూపు చూస్తున్నారు. కొన్ని చోట్ల ఆడపిల్లలను హింసించడం లేదా జీవించే హక్కును కూడా దూరం చేయడం వంటి ఘటనలు కూడా జరుగుతున్నాయి.కట్నం పేరుతో కోడళ్లపై హింసఇంకొన్ని కుటుంబాల్లో కట్నం సమస్యలు తీవ్రంగా మారుతున్నాయి. అత్తమామలు, బావమరిది వంటి కుటుంబ సభ్యులు కట్నం తీసుకురాలేదని కోడళ్లను వేధించడం, హింసించడం, కొన్ని సందర్భాల్లో ప్రాణాలు తీసే వరకు వెళ్లడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.ఆస్తి వివాదాల పేరుతో కోడళ్లపై నిందలుకొన్ని సందర్భాల్లో కుటుంబ ఆస్తుల విషయంలో కూడా అన్యాయం జరుగుతోంది. తోడుపుట్టిన వారికి ఆస్తులు ఇవ్వకూడదనే ఉద్దేశంతో, ఇంటికి వచ్చిన కోడలిపై జరగని తప్పులను నెట్టివేయడం, కోడలిని బాధ్యురాలిగా చూపించడం వంటి ఘటనలు కూడా సమాజంలో కనిపిస్తున్నాయి. ఈ విధమైన చర్యలు కుటుంబాల్లో విభేదాలను పెంచి మహిళలపై అన్యాయం జరుగడానికి కారణమవుతున్నాయి.సమాజం మారాలిఆడపిల్ల మగపిల్ల అనే తేడా లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలి. అలాగే కట్నం, వివక్ష, ఆస్తి వివాదాల పేరుతో మహిళలపై జరుగుతున్న హింసను సమాజం కలిసి అరికట్టాల్సిన అవసరం ఉందని సామాజిక వేత్తలు అంటున్నారు.పిల్లలు దేవుని వరం. ఆడ,మగ అనే తేడా లేకుండా ప్రేమతో పెంచితేనే సమాజం ఆరోగ్యకరంగా అభివృద్ధి చెందుతుంది.

## టిసిసి రాష్ట్ర అధ్యక్షులు డా,రాజ్ నారాయణ్ కు సన్మానం.

ముది రాజ్ లు విద్యా, ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగినప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధి చెంది చైతన్యవంతులు అవుతారని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ స్పీకర్, మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండ ప్రకాష్ అన్నారు. ముదిరాజుల అచీవ్మెంట్ అవార్డ్స్ ప్రతిభ పురస్కార అభినంద సత్కార సభలో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు.ఈ సందర్భంగా గత నలభై సంవత్సరాలుగా సమాజ అభివృద్ధి సంక్షేమ అభివృద్ధిలో నిరంతరం ఎనలేని కృషి చేస్తున్న, ఇటీవలే అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సస్లో లో అవార్డు పొందిన తెలంగాణ రాష్ట్ర మేధావుల ఫోరం శాఖ తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ముదిరాజ్ కు శాలువా మెమొంటో పూలమాలతో ఘనంగా సన్మానించారు. గత 40 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, జాతీయ సమైక్యత, మహిళల యువజన, విద్యార్థి సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడుతూ కిడ్నీ, గుండె, ఎయిడ్స్, క్షయ, క్యాన్సర్, మాదకద్రవ్యాల వ్యతిరేకం, సైన్స్ అండ్ టెక్నాలజీలో, కాలుష్య నివారణ తదితర అంశాలలో సదస్సులు ర్యాలీలు, అవగాహన శిబిరాలు నిర్వహించి రాష్ట్ర గవర్నర్లు, ముఖ్యమంత్రిలు, హైకోర్టు న్యాయమూర్తులు,రాష్ట్ర కేంద్ర మంత్రివర్యులు ద్వారా ఎన్నో అవార్డులు పొంది ప్రశంసలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీ పి చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్, తెలంగాణ వేదిక్ మ్యాస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు మరియు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ డాక్టర్ బి సాయికిరణ్, కూలీ సమాజ్ ఢిల్లీ సంఘం జాతీయ అధ్యక్షులు రూటం భూపతి , ప్రొఫెసర్ రాములు,ట్రస్ట్ లయన్ కోడివేల హనుమంతరావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ ఉమేష్,వివిధ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, డాక్టర్లు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు ఈ సన్మానంలో పాల్గొని డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ కు అభినందనలు తెలిపారు.



## తాటి చెట్టు పైనుండి పడి గీతా కార్మికుడికి గాయాలు



హుజురాబాద్ పట్టణంలోని ఇప్పల నర్సింగాపూర్ కు చెందిన పల్లె రవి అనే గీతా కార్మికుడికి తాడిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. రవి తన కులవృత్తిలో భాగంగా రోజువారి లాగానే కళ్ళు గీసేందుకు తాడిచెట్టు ఎక్కాడు. చెట్టు పైనుండి కిందికి దిగే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న గీత కార్మికులు గమనించి క్షతగాత్రున్ని 108 వాహనం ద్వారా హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

జిల్లాలోని ఆత్మకూరు మండలం తిరుమలగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదివారం సందర్శించి పాఠశాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని 10వ మరియు 8వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి, వారి చదువు ప్రగతిని, పరీక్షలకు సన్నద్ధతను గురించి తెలుసుకున్నారు. పదో తరగతి విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని, లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని కృషి చేయాలని సూచించారు.అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి బియ్యం, ఇతర నిత్యావసర వస్తువుల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థినుల కోసం తయారు చేస్తున్న భోజనాన్ని కూడా పరిశీలించి నాణ్యత ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు.పాఠశాలకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రత్యేక అధికారి వాసవి కలెక్టర్‌కు వివరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి

మానవ మనుగడకు నీరు అనేది ప్రాణాధారమని, నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం అంతర్జాతీయ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లాఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మంత్రి అనసూయ సీతక్క తో పాటు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోకపోతే రానున్న రోజుల్లో మానవ మనుగడకే ముప్పు ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, దీనిలో భాగంగా ప్రపంచ నీటి దినోత్సవాన్ని నేడు జరుపుకోవడం గొప్ప విషయమని అన్నారు.ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండాపొదుపుగా వాడుకున్నప్పుడే భావి తరాలకు నీటి ఇబ్బందులు ఏర్పడవని పేర్కొన్నారు. భూగర్భ జలాలు పెరిగేందుకు ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విచ్చలవిడిగా నీటిని వృధాచేయడం వల్ల నీటిని కొనుక్కునే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. చెట్లు పెంచని పక్షంలో రానున్న రోజుల్లో గాలిని సైతం కొనాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలకు సమీపంలోని చెరువులను కాపాడుతూనే అడవులను కాపాడుకోవాలని, సూచించారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతుందని తెలిపారు. వాటర్ ప్లాంట్ల పై ఆధారపడకుండా గ్రామాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీటిని వినియోగించుకోవాలని కోరారు. ప్రతి గ్రామంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న శుద్ధమైన నీరు వినియోగంపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పంటలకు అధిక రసాయనిక ఎరువులను వినియోగిస్తున్నారని, వాటి వినియోగాన్ని తగ్గించుకోవాలని రైతులకు సూచించారు. రసాయనిక ఎరువులు వినియోగం పెరగడంతో క్యాన్సర్, ఇతర అనారోగ్య సమస్యలకు కారణమవుతున్నాయని అన్నారు.

ఈ సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథ నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జీవనానికి మూలాధారమైన పంచభూతాలైన గాలి నీరు నిప్పు ఆకాశము భూమిని ఇంత పరిశుభ్రంగా ఉంచితే మనతోపాటు భవిష్యత్ తరాలకు అంతా మేలు కలుగుతుందన్నారు. రాబోయే తరాలకు పర్యావరణం పంచభూతాలను పరిరక్షించుకోవాల్సిన ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. విలువైన నీరును వృధా చేయవద్దని సూచించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి అన్నారు. నీటిని పొదుపుగా వాడుతూ భవిష్యత్ తరాలకు అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలకు ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇచ్చి శుద్ధమైన నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లోనూ గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ద్వారా పంపిణీ చేస్తున్న శుద్ధ నీరు, ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల నుండి వినియోగించే నీరు గురించి అధికారులు డెమో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, మిషన్ భగీరథ ఈఈ గాయత్రి, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.




printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com